18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 05 జనవరి 2025 | పేజీలు 18

## ఆహార భద్రతతో కూడిన విద్యే
# ప్రభుత్వ లక్ష్యం

**మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవంలో మంత్రి సవితమ్మ, ఎంపీ బికె పార్థ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఆహార భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే మన ప్రభుత్వ సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని రాష్ట్ర ..., ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవితమ్మ, ఎంపీ పార్థసారథి పేర్కొన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. శనివారం పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన డోక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవితమ్మ ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించామన్నారు. ఈ పథకం వల్ల 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు లబ్ధి

మిగతా 3లో



## మధ్యాహ్న భోజనం పథకంను
# సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**నార్పల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం.**

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభమైంది. శనివారం నార్పల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభోత్స వంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పాల్గొని పథకాన్ని ప్రారంభించారు.

**అనంతపురము మేజర్ న్యూస్:**
ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉందా, మీ ఇంట్లో కన్నా బాగా చేస్తున్నా రా, విద్యాబోధన ఎలా ఉంది అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట మనషులుతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం మెనూ ప్రకారం మంచిగా చేయాలని సూచించారు. ప్రభుత్వ జూని యర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను జూనియర్ కళాశాలల్లో అమలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో 23 జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను అమలు చేయడం జరుగుతోందని, మొత్తం 11,244 మంది విద్యార్థుల కు లబ్ధి చేకూరుతుందన్నారు. మోడల్ స్కూల్స్ లో కూడా మధ్యాహ్న భోజనాన్ని త్వరలో సంపూర్ణంగా అమలు చేస్తామన్నారు. న్యూట్రిషన్ ఫుడ్ పిల్లలకి అందజేయాలని, అటెండెన్స్ శాతం పెంచాలని, డ్రాపౌట్ తగ్గించాలని,

03



## సత్యసాయి విమానాశ్రయంలో
# మెరుగైన భద్రత కల్పిద్దాం
### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో అందరి సమన్వయ సహకారంతో మెరుగైన భద్రత కల్పిద్దా మని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. శనివారం విమానాశ్రయంలో ఎయిర్ పోర్టు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ హెూదాలో కలెక్టర్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. విమానాశ్రయంలో భద్రతా పరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఏఏ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, విమానాశ్రయం నిర్వాహ కుల మధ్య పరస్పర సహకారం ఉండాలని, సమాచార బదిలీతో సమన్వయం చేసుకుంటూ భద్రతా ప్రమాణాలు పెంచాలని సూచించారు. అనంతరం విమానాశ్రయం సిబ్బంది ఏర్పాటు చేసిన పవర్ ప్రజెంటేషన్‌ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డైరెక్టర్ వీర రాఘవ గ్రూప్ కమాండ్, విమానాశ్రయం డైరెక్టర్ సాయినా థరెడ్డి, ఆడ్మిన్ లక్ష్మీనారాయణ, ఆర్టీఓ సువర్ణ, డీఎస్పీలు , విజయకుమార్, తహసిల్దార్ అనుపమ, మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, బిఎస్ఎన్ఎల్ ప్రతినిధి నవీన్ కుమార్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ ఎస్ఎండి సాదిక్, అధికారులు పాల్గొన్నారు.

## చేనేతలను తొక్కాలని చూస్తే
# ఇక సహించబోం

- అందరిని అందలమెక్కిస్తాం
- వాళ్లతోనే అధఃపాతాళానికి నెట్టేయబడుతున్నాం
- చేనేతలు ఇబ్బందులుపడకూడదనే అండగా వచ్చా
- కౌన్సిలర్ పదవితో మురిసిపోవద్దు
- కలసికట్టుగా ఉంటే ఎమ్మెల్యేకాదు మంత్రి పదవిని దక్కించుకునే సామర్థ్యం ఉంది.
- చేనేత కులాల ఐక్యవేదిక సదస్సులో కదిరిఎమ్మెల్యే కందికుంట



**ప్రతి ఎన్నికలోనూ అందరిని అందలమెక్కిస్తాం వాళ్లతోనే అధఃపాతాళానికి తొక్కేయ పడుతు న్నాం.. ఇక ఆసంస్కృతికి చరమగీతం పాడుతాం అందుకే చేనేతలు ఇబ్బందులు పడకూడదనే మీకు అండగా నేను వచ్చా... భవిష్యత్తులో వరుసగా సమావేశాలు నిర్వహించుకుని మన సత్తా ఏమిటో చాటుదామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేనేతలకు పిలుపు నిచ్చారు.**

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:**
శనివారం శివానగర్లోని శివాలయం వద్ద పట్టణ చేనేత కులాలఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బారీ సదస్సుకు చేనేత వర్గానికి చెందిన కదిరి ఎమ్మెల్యేకందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరు కాగా ఈ కార్యక్రమానికి చేనేత ప్రముఖరాలు జయశ్రీ అధ్యక్షత వహించారు. అంతకు మును పు కదిరిగేటు వద్ద ఉన్న చేనేత విగ్రహానికి పూలమాల వేసి అనం తరం అక్కడి నుంచి వెండిరథంపై శివాలయం వరకు బారీఎత్తున ర్యాలీ నిర్వహించారు. అక్కడ శివాలయంలో పూజలు నిర్వహించారు.

మిగతా 4లో



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి

మిగతా 03

# కిశోర వికాసం బాలికల భవిష్యత్తుకు పునాది

## విద్య,ఆరోగ్యం, భద్రత, ప్రభుత్వ ధ్యేయం

## రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఏఎల్ పద్మావతి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** కిశోర వికాసం బాలికల విద్యకు బంగారు భవిష్యత్తు పునాది లాంటిదని రాయ దుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఏఎల్ పద్మావతి అన్నారు. శనివారం హీరేహాళ్ మండల కేంద్రంలోని పరిషత్తు కార్యాలయంలో కిషోరి వికాసం పై సూపర్వైజర్ నాగరత్నమ్మ అధ్యక్షతన అంగన్వాడి కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వారికి ఐసిడిఎస్ తరపున అవగాహన కల్పించారు. అనంతరం బడిబాట పడదాం బాల్య వివాహాలకు ముగింపు పలుకుదాం అనే ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హీరేహాళ్ వైద్య అధికారిని నజినిన్, ఈఓఆర్డి యోగానంద, సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకాలంలో బయోమెట్రిక్ అటెండెన్స్ మార్క్ చేయాలి

## జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి ఆదేశం



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** సచివాలయ సిబ్బంది అం దరూ సకాలంలో బయో మెట్రిక్ అటెండెన్స్ మార్క్ చేయాలని జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి ఆదేశిం చారు. పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం పంప్ హౌస్ నిర్వహణను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలకు సంబంధించిన ప్రభుత్వ సర్వే, హౌస్ హెూల్డ్ సర్వే ల్లో కలుగుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలను నియమిత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొండన్న, ఈఓఆర్డీ మురళీ కృష్ణ, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన జేఈ శ్రీనివాసులు



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :**శనివారం మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో సిసి రోడ్డు పనులను పరిశీలించిన మండల ఇంజనీర్ శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లు రోడ్లను నాణ్యతగా వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఇంజనీర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి సెంటర్‌లను తనిఖీ చేసిన ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీదేవి



**కూడేరు, మేజర్ న్యూస్:** కూడేరు మండలంలోని కూడేరు, అంతర గంగా అంగన్వాడి సెంటర్‌లను శనివారం ఐసిడిసి ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లల హాజరు, రికార్డులు, తదితర విషయాలను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల 5వ తారీకు జరిగే ఎడ్యుకేషన్ చైల్డ్ ఎర్లీ డే సందర్భంగా పిల్లలకు పాటలు, ఆటల పోటీలు, నంబరింగ్ ఆటలు నిర్వహించామని తెలిపారు. గెలిచిన పిల్లలకు బహుమతులు ఇచ్చామని, స్వీట్ లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి, కూడేరు అంగన్వాడి కార్యకర్తలు కుమారి, లక్ష్మీ దేవి, ఆయాలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం...

## వాటిని అరికట్టడం మనందరి బాధ్యత

## హెల్త్ ఎడ్యుకేటర్ యు వెంకటరమణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని నియంత్రించి అరికట్టడం మనందరి బాధ్యత అని హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ తెలిపారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి. వి అనికేత్, డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమాన్ని శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ గర్భవతులు, బాలింతలకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. గర్భిణులు బాలింతలు ప్రతిరోజు తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా అందరికీ అందుబాటులో ఉండే మునుగాకును వారంలో రెండు, మూడు సార్లు ఆహారంగా తీసుకోవాలని సూచించారు. మునుగాకులో అధిక పీచు పదార్థమే కాకుండా అన్ని పోషక విలువలు సంపూర్ణంగా ఉంటాయని, దీంతో గర్భవతులలో ఏర్పడే మలబద్ధకం నివారించుకోవచ్చని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో లభించే గుడ్లు, పాలు, చిక్కీలు, ఎండు ఖర్జూరం గర్భవతులు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. దీంతో రక్తహీనత నిర్మూలనకు ఆకాశముంటుందని గుర్తు చేశారు. ప్రతి గర్భవతి ప్రసవం కోసం ముందస్తు ప్రణాళిక సిద్ధం



చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు శ్రేయస్కరమని అవగాహన కల్పించారు. 108, 104, 102 అత్యవసర వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. స్త్రీల నిర్దేశిత వివాహ వయసు, టీనేజ్ ప్రెగ్నెన్సీ, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం వల్ల కలిగే అనర్థాలను పట్ల అవగాహన కల్పించారు. బాలవివాహాలతో టీనేజీ ప్రెగ్నెన్సీ రావడమే కాక పోషకాహార లోపం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గి పలు రకాలైన వ్యాధులు సంభవించే అవకాశం లేకపోలేదని, తద్వారా మాతా శిశు మరణాలు సంభవిస్తాయని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగరత్న, ఆరోగ్య సహాయకులు ఎం. ప్రసాదరావు, ఎం ఎల్ హెచ్ పి మౌనిక, ఏఎన్ఎం నాగమ్మ, అంగన్వాడి కార్యకర్తలు కె నాగలక్ష్మి, కే. చాముండేశ్వరి, ఆశా కార్యకర్త జయమ్మ, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఒక వరం

## క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణంలో జూనియర్ ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుట మధ్యాహ్న భోజన పథకంను శనివారం ప్రారంభించారు. పేద విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఒక ఉరుము లాంటిది అని తెలుగుదేశం పార్టీ ప్లాస్టర్ ఇన్చార్జ్ ఆనంద్ రాజులు అన్నారు .ఇంటర్ చదువుతున్న విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుండి కాలేజీకి వస్తున్న విద్యార్థులకు ఈ మధ్యన భోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆనందరాజు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ పేరు పెట్టడానికి గల కారణం గురించి మన ఆంధ్రప్రదేశ్లో ఒకప్పుడు కరువుకాటకంలో ఉన్నప్పుడు డొక్కా సీతమ్మ ప్రజలందరినీ ఆదుకుందని ప్రజలకు అన్నం పెట్టిందని అందుకనే పేద విద్యార్థుల కోసం మన రాష్ట్ర ప్రభుత్వం ఆమె పేరు మీదుగా డొక్కా సీతమ్మ పేరు పెట్టారని తెలిపారు. అలాగే మంచి భోజనం కూడా విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టాలని మంచిగా చదవాలని జీవితంలో పైకి రావాలంటే చదువు ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే అనంతపురం జిల్లాలో 476 కాలేజీలు ఉన్న మన కనేకల్ కాలేజీ రెండో స్థానంలో ఉన్నదని తెలిపారు. విద్యార్థులందరూ మంచిగా చదివితే మన కనేకల్ పట్టణం మొదటి స్థానంలో తెచ్చుకునే అవకాశం ఉంటుదని తెలిపారు. ఇంకా విద్యార్థులకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ బాబు మరియు ఎంపీడీవో శ్రీనివాసులు, తహశీల్దారు, పణీ కుమార్, కాలేజీ ప్రిన్సిపాల్ ఆంజనేయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఎంఈఓలు అందరూ పాల్గొన్నారు.



# గుంతకల్లు ప్రభుత్వ ఎస్‌కేపి ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల యందువిద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు పట్టణం ఎస్ కే పి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంకు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుమ్మనూరు నారాయణస్వామి సూచనలతో తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు ఆనంద్, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, ఆమ్లెట్ మస్తాన్ గుమ్మనూరు వెంకటేశ్వర్లు, తలారి మస్తానప్ప, యాదవ్, అంజి, కౌన్సిలర్లు ప్రభాకర్, మహాలక్ష్మి, కృపాకర్, పత్తిహిమబిందు, మున్సిపల్ చైర్మన్ భవాని, అధికారులు డిఎల్‌డిఓ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీకాంత్, ఎంఈఓ లు కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యార్థులతో కలిసి వడ్డించారు.

# పశువుల షెడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీం బాష



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలో ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష శనివారం ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా కొర్రకోడు, జల్లిపల్లి, ఉదిరింపుకొండ గ్రామా పంచాయతీ లలో జరుగుతున్న పశువుల/గోర్రెల షెడ్స్ నిర్మాణాలను ఆకస్మికంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల షెడ్ల నిర్మాణాలను త్వరత గతిన నిర్మించుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. ఉపాధి హామీలో కొత్తగా జాయిన్ అయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ట్రైనింగ్ ఇచ్చి, ఉపాధి కూలీలకు పనులు వచ్చే విధంగా చూడాలని ఏపీఓ తులసి ప్రసాద్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ తులసి ప్రసాద్, బిఎఫ్‌టి జనార్దన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు, వస్తువులు దగ్ధం... దాదాపు రూ.1.50 లక్ష ఆస్తి నష్టం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు, ఇంటిలోనీ వస్తువులు కాలిపోయిన సంఘట శనివారం చోటు చేసుకుంది. బాధితుడు కటువప్పతెలిపిన వివరాల మేరకు శనివారం ఉదయం షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిలోని వస్తువులు ఫ్రిడ్జ్, టీవీ, 5ప్యాకెట్ల బియ్యము, దుస్తులు, వంట సామాగ్రి కాలిపోయాయని, ఇల్లు కూడా కాలిపోయిందని, ఇంటిలోని వ్యక్తుల అప్రమత్తం కావడంతో కుటుంబ సభ్యులకు ప్రాణాపాయం తప్పిందని, దాదాపు రూ. 1.50లక్ష పైగా అస్తి నష్టం జరిగిందని, కావున ప్రభుత్వ అధికారులు మా కుటుంబం ఆదుకోవాలని అధికారులకు విన్నవించుకున్నాడు.

# సీఐ రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అంగన్వాడి కార్యకర్తలు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు



సిఐ రాజుని మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పూల బోకే ఇచ్చి, న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు శ్యామల, ఈ భూలక్ష్మి, ఎం రామాంజినమ్మ, బి పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతతో కూడిన విద్యే ప్రభుత్వ లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

చేకూరుతోందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి రాబోయే 3 నెలల కోసం తమ ప్రభుత్వం రూ.27.39 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి మరో రూ.85.84 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుతో పేద కుటుంబాల పిల్లలకు ఎంతో మేలుకలుగుతోందన్నారు.ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను ప్రభుత్వం పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. **విద్యార్థులను పస్తులు పెట్టిన జగన్ :** రాష్ట్ర విభజన కారణంగా 2014-19లో మధ్య తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబునాయుడు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఉన్నత విద్యతోనే పేదరికం దూరమవుతుందని భావించి సీఎం చంద్రబాబు ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.



**డ్రగ్స్, గంజాయికి బానిసలు కావొద్దు :** డ్రగ్స్, గంజాయి వినియోగంతో జీవితాలు దుర్భరంగా మారుతాయని మంత్రి సవిత తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధుల, అధికారులు, జూనియర్ కళాశాల సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **యువతకు ఉపాధి, ఉద్యోగ భద్రతే లక్ష్యం :** అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యంగా 20 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి భద్రత కల్పించడమే లక్ష్యంగా రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు.

## కిశోర వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది

### విద్య ఆరోగ్యం భద్రత ఆర్థిక స్వావలంబన పై అవగాహన కార్యక్రమం

### సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న తహసిల్దార్ సుమతి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండల కేంద్రం నందు వెలుగు కార్యాలయంలో సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిశోర వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని విద్యా ఆరోగ్యం భద్రత ఆర్థిక స్వావలంబన పై అవగాహన కల్పించారు. మెరుగైన సమాజం కోసం అందరం పాటుపడాలని సూచించారు టీచర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు మహిళా పోలీసులు సచివాలయ ఉద్యోగులకు కిషోర్ వికాసం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా కిషోర్ వికాసం సమాజ వికాసమని 11 నుండి 18 ఏళ్లు బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వడం మన అందరి లక్ష్యమని ఇందుకోసం ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతోపాటు సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అలాగే మానవ అక్రమ రవాణా మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి వివరించాలని బాలికలు అన్ని విధాలుగా ఎదగడానికి విద్య ఎంతో అవసరమని అయితే పదవ తరగతి ఫెయిల్ అయిన వారికి ప్రోత్సాహం లేకపోవడంతో అర్ధాంతరంగా విద్యను ఆపేస్తున్నారని ఇంటర్మీడియట్ చదువు తున్న సమయంలోనే బాల్య వివాహాలు చేసి బాలికల జీవితాలను చిద్రం చేస్తున్న వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నా రు. గ్రామాలలో డ్రాప్ అవుట్స్ గుర్తించి తిరిగి వారిని చదువుకునేలా ప్రోత్స హించడం నైపుణ్యాభివృద్ధి వృత్తి విద్య తదితర వాటితో ఉపాధి అవకాశాలు పెంచి బాలికల మనోస్థైర్యం నింపడమే కిశోర వికాస ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా బాలికలలో రక్తహీనతను నివారించడం బాల్య వివాహా లను అడ్డుకోవడం యోగ శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం బ్యాడ్ అండ్ గుడ్ టచ్ ల గురించి బాలికలకు వివరించడం ద్వారా వారిలో చైతన్యం నింపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఆప్తాబ్, ఎంఈఓ కృష్ణ నాయక్, ఎంపీడీవో నందకిషోర్, ఆరోగ్య సూపర్వైజర్లు రామలక్ష్మమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కాసింబి, రామంజమ్మ, భారతి, ఓబులమ్మ, సుధారాణి, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ... పేద విద్యార్థుల అకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**గుత్తి, మేజర్ న్యూస్ :** అన్నిదానల్లోకెల్లా అన్నదానం అని గొప్పదంటారు. ఆకలికి కుల, మత భేదాలు లేవు ధనిక పేదలు తేడాలు లేవు. అందరిని సమా నంగా బాదించేది అకలి బాధ. ధనం ఉండి కూడా అకలి భాధ బారి నుండి తప్పించుకోలేని పరిస్థితి. అటువంటి అకలి బాధలను అపన్న సమయంలో ఆదుకున్న మహిళ శిరోమణే డొక్క సీతమ్మ అని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాధవ్, గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. పేద విద్యార్థుల అకలి తీర్చేందుకు ఇంటర్ విద్యార్థులకు గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో ప్రిన్సిపాల్ మీనాక్షి అధ్యక్షతన మధ్యాహ్నం భోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిలుగా టిడిపి జిల్లా అద్యుక్షులు వేంకటశివుడు యాధవ్, గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, అయన సోదరుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ పాల్గొన్నారు. విచ్చేసిన వారిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థునీలు సకాలంలో భోజనం లేక అవస్థలు పాడుతున్న వారిని దృష్టిలో ఉంచుకొని డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్నం భోజనం పథకాన్ని మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారన్నారు. పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు.



ఎన్నికల ముందు ఇచ్చిన మాటప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. **విద్యాతోనే విద్యార్థులు భవిష్యత్తు - గుమ్మనూరు నారాయణ :** ప్రస్తుతం ఉన్న సమాజంలో టెక్నాలజీ లో ఇన్ స్టాగ్రామ్ దృష్టిలో ఉంచుకోకుండా చదవు పై దృష్టి సారించి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఉంచుకున్న నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా మంచి చదువులు చదివి చదివాలని తేలియజేశారు. విద్యార్థులు ఉన్నత చదువుల కు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎనన్నో సదుపాయాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థుల తో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ఏస్ఐ సురేష్ బాబు, టిడిపి పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, ప్రతాప్, రవితేజ, రవి, గోవిందు, మాజీ కౌన్సిలర్ వేణుగోపాల్, టీడీపీ ఉపాద్యాక్షులు పల్లా సాంబశివ యాధవ్, లక్షణ్ణ, గోవర్ధన్ గౌడ్, ఎస్ లక్ష్మణ్ రావు.తో పాటు అధ్యాపకులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలి : కూడేరు సీఐ రాజు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని బళ్ళారి అనంతపురం జాతీయ రహదారిపై కూడేరు సిఐ శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆర్సి లు లేకుండా వాహనాలలో తిరగరాదన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్ లకు దూరంగా ఉండాలన్నారు. ఓవర్ లోడ్ తో ఆటోలలో ప్రయాణీకులను తరలించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. నంబర్ లేని వాహనాలలో వెళ్లడం, ఆపోజిట్ రూట్ లో పోవడం, ర్యాష్ డ్రైవింగ్ , రేసింగ్ లు నిషేధమన్నారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూడేరు సిఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పథకంను సద్వినియోగం చేసుకోవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

కళాశాలల్లో ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయాలనేది ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల పూర్తిగా చదువుపై దృష్టి పెట్టి ఇంటర్ ని పూర్తి చేయాలని, డిగ్రీ కూడా చదివి మంచి ఉద్యోగం తెచ్చుకుని మంచి పౌరుడు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో డివైఈవో వెంకటరమణ నాయక్, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, సర్పంచ్ ఎం.సుప్రియ, తహసీల్దార్ అరుణకుమారి, ఎంఈఓ కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపల్ బాలప్ప, హెడ్మాస్టర్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ మూర్తి, మండల నాయకులు ఎ.ఆంజనేయులు, ఎ. విజయ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ, సమేత స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి తదుపరి స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. లక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయదుర్గం మండలం నాగిరెడ్డి పల్లి గ్రామంలో శనివారం చోటుచేసు కుంది. బందువులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గోవిందరెడ్డి, సావిత్రమ్మల ఏకైక కూతురు భారతి (18) కర్నాటక లోని బళ్లారి గురుశిద్దేశ్వర డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 30 వ తేదీన స్వగ్రామానికి వచ్చింది. చదువుకోవడం ఇష్టం లేని బాలిక కళాశాలకు వెళ్లాల్సి వస్తుందని శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మిద్దెకున్న తీరుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిం ది. పొలం పనుల్లో భాగంగా మొక్కజొన్న ఆరవేయడానికి వెళ్లి 12 గంటల సమయంలో ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు తలుపు తీసి చూడగా కూతురు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు ఉరితాడుకు వేలాడుతుండడంతో హతాసుల య్యారు. కన్నీరు మున్నీరుగా విలపించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పంచనామా నిర్వహించిన పోలీసులు, పోస్టుమార్టం నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చదువు పై ఇష్టం లేకపోవడంతోనే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తల్లి సావిత్రమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోల్ ప్లే ప్రీ స్కూల్ యాక్టివిటీకి కల్లూరు అంగన్వాడీ కేంద్రం ఎంపిక...

### సీడీపీఓ ఉమాశంకరమ్మ



**శింగనమల,మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ శింగనమల ప్రాజెక్టు పరిధిలో 198 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని శింగనమల సీడీపీఓ ఉమాశంకరమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ప్రతి కేంద్రంలోనూ ఈసీసీఈ డే జరిపి పిల్లల తల్లితండ్రుల సమావేశం ఏర్పాటు చేశామని తెలిపా రు. ప్రతి అంగన్వాడి కేంద్ర పరిధిలో ప్రతి నెల 4,5 తేదీలలో సమావేశం జరుగుతుందని అన్నారు.అందులో భాగంగా అంగన్వాడి కేంద్ర పరిధిలోని డిపార్టు మెంట్ ప్రీస్కూల్ కిట్టు, బుక్స్, కథల పుస్తకాలను అందిస్తామని తెలిపారు. పిల్లలకు ఆట పాటల విద్య నేర్పించి అవి ఎలా ఉపయోగ పడతాయో సిబ్బంది తెలియస్తారని, పేరెంట్స్ కి తెలియజేస్తామన్నారు. ఈ సదావకాశం కల్పించిన శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డైరెక్టర్ కు, ప్రాజెక్ట్ డైరెక్టర్ లకు ఐసిడిఎస్ సూపర్ వైజర్స్, ఆఫీస్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బందికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## బెలుగుప్ప జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం

### ప్రారంభించిన అధికారులు, నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ముఖ్య అతిథులుగా పాల్గొనగా కళాశాల ప్రిన్సిపాల్ షేక్షావలి ఎంఈఓ మల్లారెడ్డి ఎంపీడీవో లక్ష్మీనారాయణ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు, అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ ఇతర గ్రామాల నుంచి ఉదయమే విద్యార్థులు కళాశాలకు వస్తారనీ వారికి భోజనం చేసేందుకు ఇబ్బందులు పడతారని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడకూడదని కూటమి ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుని ఈ పథకానికి డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారని రాష్ట్రవ్యాప్తంగా శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా బెలుగుప్ప జూనియర్ కళాశాలలో కార్యక్రమం ప్రారంభించి మధ్యాహ్న భోజనం ఎలా ఉందో స్వయంగా అధికారులు నాయకులు విద్యార్థులతో కలిసి తినడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఈ జెడ్పీహెచ్ పాఠశాలను తమ కుటుంబం మరవలేనిది...విద్యతోనే అభివృద్ధి సాధ్యం



**శింగనమల, మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయమని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి విద్యలో బాగా రాణించి ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావ ణి శ్రీ తెలియజేశారు. శింగనమల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఈన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ శింగనమల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలను తమ కుటుంబంనకు విడదీయరాని అనుబంధం వున్నట్లు తెలియజేశారు. ఎందుకంటే తనకు జన్మనిచ్చిన తమ తల్లిగారు బండారు లీలావతి ఈ పాఠశాలలో చదువుకున్నారని తెలియజేశారు. విద్యార్థులకు ఎ అవసరం వున్నా సంకోచించకుండా తమ దృష్టికి తీసుక రావచ్చని తెలియజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రాష్ట్రంలో ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తూ విద్యారంగానికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలియజేశారు. విద్య పట్ల ఆసక్తి కలిగి తద్వారా మంచి ఉద్యోగం వస్తే కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చునని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను ప్రైవేటు యాజమాన్యా నికి ధీటుగా ప్రభుత్వం తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది మరియు టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి గోశాలలోని గోవులకు సహాయం అందించండి : నిర్వాహకులు ప్రవీణ్ స్వామి



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం శ్రీ సంగమేశ్వర స్వామి సమీపాన ఉన్న సంగమేశ్వర స్వామి గోశాల లోని గోవులకు సహాయం అందించాలని గోశాల నిర్వహకులు ప్రవీణ్ స్వామి తెలిపారు, గోశాలలో సుమారు 90 వరకు ఆవులు ఉన్నాయి, సంగమేశ్వర స్వామి అభిషేకానికి పాలు, పెరుగు పంపిస్తూ మిగిలినవన్నీ ఆవు దూడలకే వదిలేస్తున్నానని తెలిపారు. వీటి ఆలనా పాలన చూడ్డానికి ముగ్గురు మనుషులు ఉన్నారు. వారికి జీతాలు, ఖర్చులు, గోవులకు రాబోయే ఎండాకాలంలో సరిపడ మేత సమకూర్చు కోవడం కోసం భక్తాదులు గోషాలకు తోచిన సహాయం చేయాలని నిర్వాహకులు ప్రవీణ్ స్వామి తెలిపారు, ఫోన్ పేనెంబర్ 99891 59842కూ లేదా స్వయంగా గోశాలలోని గోవులకు మేతను పంపించగలరని తెలిపారు.

## వ్యక్తిగత క్రమశిక్షణతోనే లక్ష్యసాధన

### ఇష్టంతో కష్టపడి చదవండి

ఉన్నత చదువులు చదివితే ... ఉపాధి కల్పిస్తాం

మధ్యాహ్నభోజన పథకం ప్రారంభంలో ప్రభుత్వ విప్ కాలవ





**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** జీవితంలో అనుకున్న లక్ష్యం సాధించాలంటే విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు వ్యక్తిగత క్రమశిక్షణ అత్యంత అవసరమని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు, పురప్రజలు మరియు కళాశాల బృందం అందించిన 60 శాతం నిధులు మరియు 40 శాతం నాడు నేడు నిధులతో నూతనంగా నిర్మించిన సరస్వతి కళావేదికను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ప్రతి విద్యార్థి జీవితంలో జూనియర్ కళాశాల విద్య ఎంతో విలువైనదని తెలిపారు. స్నేహితుల మధ్య ఎలాంటి అరమరికల్లేని ఆత్మీయత, అనురాగం ఇక్కడే పొందుతారని తెలిపారు. డిగ్రీ చేరాక చదువు పోటీ వాతావరణం తో ఒత్తిడి పెరుగుతుందని, మిత్రులతో గడపడానికి కూడా సమయం ఉండకపోవచ్చన్నారు. ఉత్సాహ పూర్వక వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగిస్తూనే భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. విద్య పట్ల శ్రద్ధ కనబరచడంతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. వ్యక్తిగత క్రమశిక్షణ లేకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. సోషియల్ మీడియా, సెల్ ఫోన్, టీవీ, ఇంటర్ నెట్ లాంటి అత్యాధునిక సౌకర్యాలు కేవలం విద్యాభ్యాసంలో జ్ఞానం పెంపొందించుకోవడం కోసం మాత్రమే ఉపయోగించు కోవాలన్నారు. స్వీయ క్రమశిక్షణ ద్వారానే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందన్నారు. ఉన్నత చదువులు చదివి జీవితంలో మీరు స్థిరపడడంతో పాటు సమాజంలో పదిమందికి సహాయపడి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని సూచించారు. కేవలం సంపదతోనే సకలం సిద్ధిస్తుందనే కల్పనలు వీడాలని , వ్యక్తిగత సంతోషమే నిజమైన ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఉపాధిఅవకాశాల కల్పనకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. మెండుగా పరిశ్రమలు తెప్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. వెనుకబడిన మన రాయదుర్గం ప్రాంతానికి కూడా పరిశ్రమలు వస్తాయని భరోసా ఇచ్చారు. తద్వారా ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. కావున యువత వాటిని అందిపుచ్చుకునేలా విజ్ఞానాన్ని పెంపొందించుకుని, పోటీ పరీక్షల్లో నెగ్గేలా ఇష్టంతో కష్టపడి చదవాలని సూచించారు. మీ కళాశాల అభివృద్ధికి, మీకు సౌకర్యాలు కల్పించడం కోసం సీనియర్ న్యాయవాది అనంత రామాచార్యులు, పూర్వ విద్యార్థులు మరియు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ గా ఉండి రిటైర్డ్ అయిన ఏసీ హనుమంత రెడ్డి, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ గా ఉండి బ్యాంకు సౌజన్యంతో సహకారం అందించిన రఘుశేషు, మరియు కళాశాల బృందం సహకారం అందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఉదయమే కళాశాలకు వచ్చిన విద్యార్థులు ఆకలితో అలమటిస్తారని, నా దృష్టికి తెస్తే 2017లో అధికారంలో ఉన్నప్పుడు స్వయంగా నేనే రూ.1 లక్ష విరాళంగా ఇచ్చి మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించానన్నారు. అనంతరం ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళితే జూనియర్ కళాశాలల్లో కూడా టీడీపీ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిందన్నారు. అయితే ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2021లో ఆ పథకాన్ని నిలిపివేసిందని ఆరోపించారు. ఆకలితో ఉంటే విద్యార్థులకు చదువుపై ధ్యాస ఉండదని, పౌష్టికాహార లోపం తగ్గించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి తిరిగి ఇప్పుడు మహానాయుకురాలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. 1.48 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడేలా రాష్ట్ర వ్యాప్తంగా 475 కళాశాలల్లో ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. అంతకు ముందు తానే స్వయంగా సమకూర్చిన 400 భోజన ప్లేట్లను ఆయన విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, వార్డు కౌన్సిలర్ గౌని లావణ్య, సీనియర్ న్యాయవాది అనంతరామాచార్యులు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు టి. విజయలక్ష్మి, విజయభాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ వీరేష్, జిల్లా పరిషత్ బాలికోన్నత మరియు ప్రభుత్వ బాలుర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జయప్రద, సోమశేఖర్ , రిటైర్డ్ హెచ్ఎం సత్యనారాయణ, ఎంఈఓ నాగమణి, ఎంఈఓ-2 వెంకటరమేష్, మున్సిపల్ మాజీ వైస్ చేర్మెన్ నల్లపూల వెంకటేశులు, కౌన్సిలర్ గోల్డ్ ఇస్మాయిల్, టీడీపీ పట్టణ కన్వీనర్ పసుపులేటి రాజు, డి.హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, మాజీ కౌన్సిలర్లు పొరాళు పురుషోత్తం,రామాంజినేయులు, ఎస్ఎల్వీ రాధాకృష్ణ, పొరాళు శివ, టీడీపీ నాయకులు షబ్బీర్, కావలి రవి, ఆనంద్, తో పాటు కళాశాలల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చేనేతలను తొక్కాలని చూస్తే ఇక సహించబోం

▸▸ మొదటి పేజీ తరువాయి





ఈ సమావేశానికి రాయలసీమలోని జిల్లాలతోపాటు కర్నాటక, తెలంగాణా నుండి కూడాబారీ ఎత్తున చేనేత నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ. 80వ దవకం మంచి ముందు వరుసలోలను చేనేతలు తమ నిస్వార్థంతో అందరిని అందలమెక్కిస్తే వారే చేనేతలను పాతాళానికి వడేస్తుండటం సహించరానిదన్నారు. చేనేతలు మనులు, మాణ్యాలు అడగరు అదే మన దౌర్భాగ్యం, రాజకీయ అపేక్షతో తాను ధర్మవరానికి రాలేదు. ఇక్కడ చేనేతలను చైతన్య వంతులను చేసి రాజకీయం సుస్థిరత కాలాన్ని స్థాపించాలన్నదే తమ అభిమతమన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని టీడీపీకి పెట్టని కోటగా తీసుకువచ్చామంటే అందులో కీలకపాత్ర మన చేనేతలదేనన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు సైకిల్ గుర్తు చూసి మనం గౌరవ విస్తున్నాం తప్పా మరొకటి లేదన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైన గత ఎన్నికలలో పోటీ చేయాలని ఎంతో మంది ప్రోత్సహించారు. అంతేకాదు 2024 ఎన్నికలలో టీడీపీ గెలుస్తుందని అని కూడా చెప్పా, పోటీకి నిలబడమంటే పార్టీ డబ్బులు ఇస్తుందా ఎంత ఇస్తుందని అడుగుతారు వారి ఇచ్చే డబ్బులతోరాజకీయాలు చేయాలనుకోవడం శుద్ధ అవివేకమన్నారు. మనం నిశ్వార్థంతో పేదలకు సాయం చేస్తేఆ వెనుకే పేదలకు సహాయం చేస్తూ ధైర్యంగా నాయకత్వ లక్షణాలు నింపుకుంటే పదవులుకూడా దాని వెన్నంటే వస్తాయన్నారు. ధర్మవరంలో కౌన్సిలర్, చైర్మన్ పదవులతో మురిసిపోతుంటారన్నారు. అలాంటి ఆలోచనలు రానివ్వకుండా ఉన్నత ఆశయాల వైపు వెళ్లితే ఎమ్మెల్యేనే కాదు మంత్రి పదవిని సైతం సాదించవ్చన్నారు. మంత్రి పదవులాశచూపి మా వాళ్లను నొక్కాలని చూస్తే ఇంతకు పదింతలు అనుభవిస్తారని ఆయన హెచ్చరించారు. నా స్వార్థం కోసం ఇక్కడి రాలేనన్నది ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. కదిరి నియోజకవర్గమే నాకు సర్వశ్వమన్నారు. ఇక్కడ చేనేతలను ప్రజాప్రతినిధిగా చూడాలన్న అభిమతంతోనే ఇక్కడికి వచ్చానన్నారు. నిత్యం ఆతృతతో భయపడుతూ పోతే ఏమి చేసుకోలేమన్నారు. టీడీపీ తనకు నాలుగు సార్లు అవకాశం ఇచ్చిందని రెండు సార్లు ప్రాతినిధ్యం వహించానన్నారు. ఇక నుంచి ప్రతి మూడునెలలకొకసారి సమావేశాలు నిర్వహించుకుంటూ చేనేతల్లో నాయకత్వ లక్షణాలను పెంపొంది చుకుంటూ ధైర్యంగా ముందుకు కదిలితే అందుకు తనసహాయ సహకారాలు ఉం టాయని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యతులో ధర్మవరంలో నిర్వహించే భారీ మహాసభకు పూర్తి అండదండలు తనవైపు నుంచి ఉంటాయని భరోసా కల్పిం చారు. కులసంఘాలే కాదు నాయకత్వం లక్షణాలు లేనిది ఏదీ సాధించలేము అన్నది ప్రతి ఒక్కరు గుర్తుంచుకుంటే ముందడుగు వేయవచ్చున్నారు. అనంతరం కందికు ంటను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో చేనేత ప్రముఖులు బండారు ఆనందప్రసాద్, ప్రకాశ్, పోలా ప్రభాకర్, గుద్దిటిరాము, గడ్డం శ్రీనివాసులు, గడ్డం పార్ధసారధి, పరిశేసుధాకర్, బీరే గోపాలక్రిష్ణ, వెంకట్అజయ్, కోనేటి వెంకటేశ్, క్రిష్ణమూర్తి, జయశంకర్, నరసప్ప, పల్లెం వేణుగోపాల్, చింతానాగరాజు, కేవీశేషయ్య,థాశెట్టి నారాయణస్వామి, గుద్దిటి సోమదాస్, ఉక్కిసల శ్రీనివాసులు, బీరే కేశవ, గిర్రాజు శిశి, డీవీవెంకటేశ్, కుండా చౌదయ్య, నీలూరి శ్రీనివాసులు,ఉక్కిసిల గోవిందు, గుద్దిటి ఈశ్వరయ్య, భవాని, గిర్రాజు రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభం



తాడిమర్రి ,మేజర్ న్యూస్: తాడిమర్రి మండలంలోని మేడిమేకల పల్లి నందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రాష్ట్ర ప్రభుత్వ నూతన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను స్థల దాత ఎర్ర గంగు వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన భోజనం అందించాలని సదుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు అదే విధంగా పిల్లలు ఆరోగ్యకరమైన భోజనాన్ని స్వీకరించి అత్యున్నతమైన చదువు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి చదివిన కాలేజీకి ,తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అదేవిధంగా డ్రగ్స్ మహమ్మారి లాంటి బారిన పడకుండా జాగ్రత్తగా మెలగాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భాస్కర్ రెడ్డి ,ఎంపీడీవో వెంకట రంగారావు, ఎంఈఓ కృష్ణమోహన్, టిఎన్ టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష ,ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్, ఆదినారాయణ చౌదరి ,పకీర రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,బాస్కర్ గౌడ్ , గణేష్ సర్పంచ్ బాలమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, సిబ్బంది భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఏపీడబ్ల్యుఈఈఏ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గ్రామ సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకుల సంఘం (ఏపీ డబ్ల్యు ఈ ఈ ఏ) అనంతపురం జిల్లా నూతన కమిటీని సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఏ సాయినాథరెడ్డి, మాసినేని శ్రీపతిలు శనివారం ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా కురుబ అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకుల రవికుమార్, జిల్లా కోశాధికారి గొల్ల బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎక్కలూరు అశోక్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ధనుంజయ, అదనపు ప్రధాన కార్యదర్శి జి. దుర్గా ప్రసాద్,కార్యదర్శులుగా బి. లక్ష్మన్న, అమరావతి బాబు, జి .సోమంజనేయులు, బి. అమర్నాథ్ రెడ్డి, ఎన్, సత్యనారాయణ, బి .సతీష్ కుమార్, 13 మందిని ఈసీ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ సచివాలయాల గ్రామ సంక్షేమ, విద్యా సహాయకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## ఎస్వీ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎస్ వి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే, మొదటి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా విద్యకు భారతీయ మార్గదర్శకురాలు, ఆమె చేసిన కృషి నేటికీ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ ఆమె కేవలం ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు, కవయిత్రి , సంఘ సంస్కర్త , ఆమె భారతదేశంలో మహిళల హక్కుల పురోగతిలో కీలకపాత్ర పోషించిందని . ఆమె భారతదేశంలో స్త్రీవాద ఉద్యమంలో మార్గదర్శకురాలనీ కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు ,ఎఓ .శ్రీనాథ్,మహిళా సాధికారత విభాగం కన్వీనర్ యస్.నజ్మా బేగం,ఎన్ .లావణ్య,పవన కుమారి,ఇతర మహిళా అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం

**అగళి మేజర్ న్యూస్:** స్థానిక మోడల్ స్కూల్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ఎంపిటీసీ తనయుడు స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ నాగోజి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వరం లాంటిదని అన్నారు. పల్లెల నుంచి ఉదయాన్నే లేచి ఖాళీ కడుపుతో విద్యార్థులు కళాశాలకు వస్తుంటారని ప్రభుత్వం



మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కళాశాలలోని విద్యార్థులకు పరీక్షల్లో చాలా తక్కువ మార్కులు వస్తుండడంపై ఫిర్యాదులు రావడంతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సరళ పద్ధతిలో పాఠ్యాంశాలను బోధించాలని ప్రిన్సిపాల్ జాఫర్ ను ఆయన కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనాన్ని రుచి చూశారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే





శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి ఇంటర్ విద్యకోసం వచ్చే విద్యార్థులు ఆకలితో చదువుకోలేరనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంను ప్రారంభిస్తుండటం సంతోషకరమని తెలియజేశారు. ఆకలితో చదువు మీద దృష్టి పెట్టలేని పరిస్థితులలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి పడుతున్న సమస్యల పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరణ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీఓ నిర్మల కుమారి,ఎంఈఓ నరసింహ రాజు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు,సౌత్ కెనాల్ వైస్ చైర్మెన్ చెంద్రాయుడు యాదవ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, టిడిపి మండల కన్వీనర్



గుత్తా ఆదినారాయణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ,లాయర్ ఈశ్వర్ రెడ్డి, పట్నం నాగేష్ ,చిన్న ఆంజనేయులు,స్కూల్ కమిటి చైర్మన్ బోయ సురేష్ ,ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ, తెలుగు యువత నాయకులు కాయల సురేష్ యాదవ్,చితంబరి దొర,మాజీ జెడ్పిటిసి శాలిని, గుర్రం లక్ష్మీ నారాయణ, తరిమెల పెద్దిరెడ్డి, బ్యాళ్ళ సుదర్శన్, పెద్ద నాగముని, వడ్డే అంజి,మాసుల చంద్రమోహన్, ప్రకాష్,డీలర్లు మసూద్ వల్లి, సత్య నారాయణ,శివ యాదవ్,చిరంజీవి,శివపురం ఎర్రిస్వామి, కాయల రమణ యాదవ్, అనిల్ యాదవ్ ,సురేంద్ర యాదవ్ ,ఫక్రుద్దీన్ ,రాజబాబు,జూనియర్ కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఓఆర్ కేసును విచారించిన ఆర్డీవో



బుక్కపట్నం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శనివారం రెవిన్యూ డివిజనల్ అధికారి, పి. సువర్ణ , తహసీల్దార్ ఆధ్వర్యంలో ఆర్ ఓ ఆర్ అప్పీల్ కేసులును విచారణ చేపట్టారు విచారణలో భాగంగా పాముదుర్తి 2 కేసులు, అగ్రహారం 1, కొత్తకోట 1 ,భూ తాగాదా కేసులును వాది, ప్రతివాదులును విచరించి వారి వివరాలును సేకరించారు తదనంతరం. ఫ్రీ హోల్డ్ ఆఫ్ రైట్స్ వివరాలు, ప్రజా సమస్యలు పరిస్కార వేదిక అర్జీలు వివరాలు ను తెలుసుకున్నారు. మండలం పరిధిలోని కృష్ణా పురం గ్రామములో రస్తా సమస్యను పరిశీలన చేశారు, ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సయ్యద్ సహబుద్దీన్, డి.టీలు మనోజ్ కుమార్ రెడ్డి, నరసింహులు, వి. ఆర్ ఓ. ఆంజనేయులు, శబ్నం, సి. యస్. డి. టీ, జగదీశ్ వి. ఆర్. ఓ, నారాయణ విలేజ్ సర్వేర్లు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలకు మంగళకర విద్యార్థిని ఎంపిక



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి మంగళకర విద్యాసంస్థల లోని డిగ్రీ విద్యార్థిని వాలీబాల్ బాలికల విభాగంలో, సౌత్ జోన్ కి ఎంపికైంది. కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దివ్యశ్రీ బాలికల విభాగంలో ఎస్కే యూనివర్సిటీ జట్టు తరఫున ఎంపిక కావడంతో ఈనెల 6 నుండి 10వ తేదీ వరకు చెన్నైలో జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లులో నందు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంగళకర విద్యాసంస్థల కరస్పాండెంట్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆర్య ప్రకాష్, ఏవో జయచంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ రమేష్ బాబు, పిడి శ్రీనివాసులు, అధ్యాపక బృందం విద్యార్థిని ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఏడిపిఎస్ఎ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### – ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసి గోవింద నాయక్, ఏడి క్రిష్టప్ప

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ప్రైవేట్ విద్యాసంస్థల ఏడిపిఎస్ఎ సంఘ 2025 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం స్థానిక డిఇఓ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ గోవింద్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ క్రిష్టప్ప, సూపరింటెండెంట్లు ఆదినారాయణ, సరళ కుమారి, లక్ష్మి నారాయణ లు హాజరై క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు, కరస్పాండెంట్ మిత్రులకు ఏడిపిఎస్ఎ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏ డి పి ఎస్ ఏ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణా రెడ్డి , సంఘ వ్యస్థాపక సభ్యులు, సి ఆర్ ఓ రవి చంద్రారెడ్డి,జిల్లా కోశాధికారి రామచంద్ర, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ సలహాదారులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, గుడిబండ చిత్తయ్య, తాడిపత్రి డివిజన్ నుండి జిల్లా ఉపాధ్యక్షులు



చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉప కార్యదర్శి బాబయ్య, గుత్తి డివిజన్ జిల్లా ఉప కార్యదర్శి ఆకులేడు శేషాద్రి రెడ్డి, నార్పల సుధాకర్, మడకశిర డివిజన్, రాయదుర్గం డివిజన్ ఉప కార్యదర్శి మహమ్మద్ అమీన్ కళ్యాణ్ దుర్గం డివిజన్ నుండి జిల్లా గౌరవ సలహాదారులు రమేష్, ఉరవకొండ డివిజన్ నుండి ఉపాధ్యక్షులు సునందమ్మ, అనంతపురం నగర్ కమిటీ నుండి సభ్యులు మహమ్మద్ రఫీ, నాగిరెడ్డి, సోమశేఖర్, వినోద్ కుమార్, మలోబన్న, రాజా రమేష్, రిటైర్డ్ ఎంఈఓ నరసింపశేరెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం అశ్వత్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం ఒక వరం లాంటిది..

**-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఒక వరంలా మారిందని ఎన్డీఏ కార్యాలయ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో హరీష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాశాల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరికీ మంచి విద్య అధ్యాపకులు బోధించేలా కృషి చేయాలని వారు తెలిపారు. ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతినిధిగా తాను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులందరూ కూడా ఈ మధ్యన భోజన కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ ఉజ్వల భవిష్యత్తును తీర్చుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఈ మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ ఆదర్శ మహిళ పేరు పెట్టడం శుభసూచకమని తెలియ జేశారు. అనంతరం హరీష్ బాబు తో పాటు ఎంఈఓ గోపాల్ నాయక్



విద్యార్థులకు స్వయంగా వడ్డించిన తర్వాత, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శైలజ బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి, పాలెం జనార్ధన్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, బోధ నేతల సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం

**- ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ..**

**-ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా..**

**పరిటాల రవి భార్యగా ఈ ప్రాంతానికి సేవ చేస్తా..**

**రామగిరి మేజర్ న్యూస్:** మంచికి మారుపేరు అంటేనే పరిటాల కుటుంబం అని మరోసారి రుజువు అయింది.. మండలంలోని జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సునీత లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. పలువురు దాతలు కళాశాలకు విరాళాలు ప్రకటించారు. ఆర్.కొత్తపల్లి గ్రామానికి చెందిన ముప్పాళ్ల పరమేష్ 2కంప్యూటర్లు, కలికివాండ్లపల్లి సంజీవరెడ్డి 50వేలు, రామగిరి మండల



కేంద్రానికి చెందిన ఆంజనేయులు 50వేలు, పేపర్ శీనా 25వేలు, గుర్రం శీనా 15వేలు, అక్కులప్ప 10వేలు, పూజారి ప్రతాప్ 5వేలు ప్రకటించడంతో పాటు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు కళాశాల ఆవరణలో డయాస్ నిర్మాణానికి అంగీకరించారు. ఆర్థిక సహాయం ప్రకటించిన దాతలను ఎమ్మెల్యే సునీత అభినందిస్తూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి మన ప్రాంతంలో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడదామని పిలుపునిచ్చారు.

# మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించిన ఎంపీ, మంత్రి సవిత

**రొద్దం, మేజర్ న్యూస్.** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీపీ పార్థసారథి, మంత్రి సవిత ప్రారంభించారు. కళాశాల సిబ్బంది విద్యార్థులు, నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో యువ నేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సౌజన్యంతో



రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకం రద్దు చేశారన్నారు. టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు నాణ్య ప్రమాణంతో కూడిన విద్య,ఆరోగ్యకరమైన పౌష్టికాహారం ఇవ్వాలని లక్ష్యంతో ఒక విశిష్టమైన కార్యక్రమం ప్రారంభించామన్నారు. విద్యార్థులు, విలువలు, సంస్కారం కూడినటి వంటి విద్య అలవర్చుకోవాలని సూచించారు. మంత్రి మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకంతో పేద కుటుంబాల పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు పస్తులతో ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండబోతున్నారు. విద్యతోనే పేదల తలరాతలు మారుతాయని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్స్ బుక్ స్కూల్ బ్యాగులు ప్రభుత్వం పంపిణీ చేసిందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్పొరేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చి దిద్దుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కళాశాల సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## 9మంది జూదరుల అరెస్ట్

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని రూకలపల్లి శివార్లలో హిందూపురం సంబంధించిన 7మంది, పరిగి మండలం కు



సంబంధించిన 02 వ్యక్తులు 9మంది జూదరులను అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ తెలియజేశారు. వారు కలిసి "లోపల-బయట" జూదమాడుతుండగా, తుముకు వచ్చిన సమాచారం మేరకు నా సిబ్బంది సహాయంతో వారిని పట్టుకోవడం జరిగింది. ముగ్గురు దొరికారు, మిగిలిన 6 మంది పారిపోయారని, దొరికిన వారి వద్ద నుంచి 02 మోటర్ సైకిల్, 52కార్డులు, 65వేల రూపాయల డబ్బులు సీజ్ చేయడం జరిగిందన్నారు. మొత్తము 9మందిపై కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు పంపుతామని ఎస్సై తెలిపారు.

## 8, 9న కెహెచ్ ప్రభుత్వ

# డిగ్రీ కళాశాలలో న్యాక్ బృంద పర్యటన

**- ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 8, 9వ తేదీలలో (రెండు రోజుల పాటు) నేషనల్ అసెస్ మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ బృందం పర్యటించనున్నది అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాక్ ప్రమాణాలతో కళాశాల అభివృద్ధిని, సంస్థాగత విలువల్ని పర్యవేక్షించి అవసరమైన పురోగతిని సూచించ నున్నారు అని తెలిపారు. కళాశాలలో వున్న మౌలిక వసతులు, బోధన, పరిశోధన వంటి అంశాలతో పాటు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకోనున్నారు అని తెలిపారు. సూచనలు చేయబోతున్న సందర్భంగా కళాశాలలో విద్య పూర్తి చేసుకుని వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, వారి తల్లితండ్రులు కళాశాలకు ఈ నెల 8వతేది మధ్యాహ్నం హాజరు కావాలని తెలపడం జరిగిందన్నారు. ఈ కలయిక వల్ల కళాశాల అభివృద్ధికి దోహదపడటమే కాక విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభించేందుకు న్యాక్ గ్రేడ్ తోడ్పడుతుందని వారు తెలిపారు.



## వైకల్యాన్ని జయించిన

# మహనీయుడు లూయిస్ బ్రెయిలీ..

**-మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు**

**రామగిరి మేజర్ న్యూస్:** వైకల్యాన్ని జయించి అనేక విజయాలను సాధించిన మహనీ యుడు లూయిస్ బ్రెయిలీ అని రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం 216 వరల్డ్ లూయిస్ బ్రెయిలీ దినోత్సవాన్ని ఎంఆర్సి రామగిరి భవితా కేంద్రంలో ఉదయం 10 గంటలకు ఎంఈఓ 2 శ్రీనివాసులు సార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన్ను స్మరించుకున్నారు. రాష్ట్ర ఏపీటీఎఫ్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ దివ్యాంగులు నిరాశ చెందకుండా లూయిస్ బ్రెయిలీ జీవిత విశేషాలను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని ఆయన సూచించారు. అలాగే ప్రత్యేక ఉపాధ్యాయులు బాలరాజు రవికుమార్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ జీవిత విశేషాలను వివరించారు. అలాగే దివ్యాంగులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ ,ఎం టి ఎస్ ఉపాధ్యాయులు రామానుజం, ఐ ఇ ఆర్ టి ఎస్ రాధా, రేణుక, ఎమ్మార్సీ సిబ్బంది రాజశేఖర్ ,ఆజాద్, లక్ష్మీనారాయణ ,వారాధి ,దివ్యాంగులు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మద్దతు ధరకు కందులు

# కొనుగోలు కొరకు నమోదు చేసుకోండి

**- వ్యవసాయ అధికారి ముస్తఫా**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మద్దతు ధరకు గాను కందులు కొనుగోలు కోసం రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని కునుతూరు, పోతుకుంట గ్రామాలలో పర్యటించి, రైతు సేవ కేంద్రాలలో కందుల నమోదు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,750లు లేదా మార్కెట్ ధర ఏది ఎక్కువ అయితే ఆ ధరతో ఏపీ మార్క్ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకోసం రైతులు తమ ఆధార్ కార్డు, పట్టా పాసుబుక్కు, ఆధార్ లింక్ కలిగిన మొబైల్ నెంబర్ తీసుకొని రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని వారు తెలిపారు.



# బాల బాలికలకు బంగారు భవితే లక్ష్యం

**- ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** బాల బాలికలకు బంగారు భవితే లక్ష్యము అని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన కిషోర్ వికాసం అనే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఎంపీడీ వో, సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ ప్రతి బాల బాలికలకు ఎదురయ్యే సమస్యలు వాటిని పరిష్కార మార్గాలను కనుక్కోవడం సులభతరం అవుతుంది అని తెలిపారు. బాల్య వివాహాలు, చైల్డ్ ట్రాఫికింగ్, న్యూట్రియల్, ఆరోగ్యం తదితర వాటిని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, నోడల్ టీచర్లు, జెసిబిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




# రాప్తాడు మాజీ ఎమ్మెల్యే సోదరునిపై కేసు నమోదు చేయాలి

**-బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదును అందజేసిన మండల తెదేపా నాయకులు**

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి పై బత్తలపల్లి తెలుగుదేశం నాయకులు శనివారం బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లను సోషల్ మీడియా వేదికగా రాప్తాడు ఎంపీడీవో కార్యాలయంలో బూతులు తిట్టిన విషయంపై తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు మండల తెదేపా నాయకులు తెలిపారు. విచక్షణ రహితంగా మాట్లాడిన తోపుదుర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, జిల్లారైతు సంఘం నాయకులు గంటాపురం అప్ప స్వామి (జగ్గు), క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్ర, బీసీ సంఘం నాయకులు సాంబ, గంటాపురం నాయకులు జాంపుల రవి, తరిగోవుల చౌదరి, సంఘాల సూరి, బాలాంజనేయులు, తెలుగు యువత నాయకులు కమతం మోహన్,శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీఈవో అదృశ్యం.. పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త



గాండ్లపెంట, మెజర్ న్యూస్ : మండలంలోని కటారుపల్లి గ్రామ పంచాయతీ ఎంపీఈవోగా పనిచేస్తున్న కాయల రోజా అనే ఉద్యోగి ఈనెల 3 తేదీ నుంచి అదృశ్యమైనట్లు ఆమె భర్త శ్రీనివాసులు శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రంగా, హెడ్ కాని స్టేబుల్ రామ్మోహన్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు.. కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లికి చెందిన శ్రీనివాసులు భార్య, ఎంపీఈవో రోజా గాండ్లపెంట మండలం కటారుపల్లి పంచాయతీ లో ఎంపీఈవోగా విధులు నిర్వహిస్తోందని, ఈనెల 3న డ్యూటీ కి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి వెళ్లినట్లు తెలిపారు. సాయంత్రం ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వెతికామని ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ తెలిపారు.

## జూదరులు అరెస్టు

గాండ్లపెంట, మేజర్ న్యూస్ :మండలంలోని బనాన్ చెరువుపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 8 మంది జూదరులను అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ రంగా తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసు లతో కలిసి దాడులు నిర్వహించి, జూదరులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 27,380 నగదు 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రం నందు మండల విద్యాధికారుల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ జీవిత చరిత్ర గురించి, ఆయన రచించిన లిపి ఆవశ్యకతను ఎంఈఓ- 2 ఓబుల్ రెడ్డి విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం విద్యా ర్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఐ ఈ డి ఎస్ ఎస్ ఉపాధ్యాయులు రామా నాయక్, ఉపాధ్యాయులు షకీలా, ఐఈఆర్పి సౌజన్య ,ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన చొక్కా సీతమ్మ పేరుతో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువు కుంటున్న విద్యార్థుల కోసం శనివారం మధ్యాహ్న భోజన పథకా న్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ వీవీఎస్ శర్మ హాజరై.. వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలకు వచ్చే విద్యార్థులు కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని వివరిం చారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్మించుకొని ఆ దిశగా ఉన్నత చదువులు చదువుకో వాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరీంద్ర ప్రసాద్, తోపాటు ఎంఈఓ ఓబుల్ రెడ్డి టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కళాశాల అధ్యాప కులు పాల్గొన్నారు.

## అంధుల జీవితాల్లో వెలుగును నింపిన లూయి బ్రెయిలీ

అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని అందుల భవిత కేంద్రంలో లూయి బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయుడు తిప్పేస్వామి అధ్యక్షతన వేడుకలను శనివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ వేడుకలకు స్థానిక ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు హసీనా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లూయి బ్రెయిలీ అందుల లిపి సృష్టికర్త అందుల జీవితాలలో వెలుగును ప్రసాదించిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. అనంతరం లూయి బ్రెయిలీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు హసీనా, ఫిజియోథెరపిస్ట్ రమేష్, తిప్పేస్వామి, చైతన్య, ఎం ఆర్ సి సిబ్బంది, సిఆర్పి సిబ్బంది, ఆయాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# లేపాక్షి ఆలయంలో 'సూర్య దినపత్రిక' క్యాలెండర్ ఆవిష్కరణ





లేపాక్షి మేజర్ న్యూస్: హిందూపురం నియోజకవర్గం లో నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సరం క్యాలెండర్ ను ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రం,శిల్పకళానిధి లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ చేతులమీదుగా 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రమానందన్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక నిజాలను నిర్భయంగా రాసి,నేటి సమాజం లో మార్పు కోసం నిత్యం కృషి చేస్తున్న దినపత్రిక గా సమాజంలో మంచి గుర్తింపు పొందింది అన్నారు.అదేవిధంగా దినదినాభివృద్ధి చెందాలని దుర్గా వీరభద్రేశ్వర స్వామిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అన్నారు.అలాగే సూర్య యాజమాన్యానికి,పాత్రికేయులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసులు, హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే హిందూపురం నియోజకవర్గం కార్యదర్శి రాజగోపాల్, ఏఐఎస్ఎఫ్ సత్యసాయి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, నేటి దినపత్రిక సూర్య హిందూపురం స్టాఫ్ రిపోర్టర్(ఏపీయూడబ్ల్యూజే హిందూపురం నియోజకవర్గ అధ్యక్షులు) నాగేంద్ర, లేపాక్షి మండల రిపోర్టర్ నటేష్, రిటైర్డ్ టీచర్ రామాంజనేయులు,గైడ్ లు విరూపన్న , శ్రీనివాసులు, దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పేదరికం చదువుకు అడ్డం కారాదనే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం

### - క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి చదువు ద్వారా సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి తమ లక్ష్యసాధనకు ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకుంటారని, పేదరికం వలన ఇంటర్ చదువులకు దూరం అవుతున్న నిరుపేద విద్యార్థులు చదువు కొనసాగించాలని లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని చేపట్టడం జరిగిందని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నాటి నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణమరాజు, ఎంఈఓ రమణప్ప, పట్టణ సీఐ శివరాముడు, ప్రభుత్వ బాలుర, పాలికోన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, జనసేన నాయకులు జయచంద్ర, నారాయ ణస్వామి, చంద్ర, అశోక్, రామమూర్తి, చికెన్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# రస్తా సమస్య పరిష్కారానికి చర్యలు : ఆర్డిఓ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: తమ జీవనాధారమైన పంట పొలాల్లోకి వెళ్లడానికి రస్తా ఏర్పాటు చేయాలని మండలంలోని చిన్నకోట్లకు చెందిన రైతులు సీఎం ఓలో ఫిర్యాదు చేయడంతో సమస్య పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టనున్నట్లు ఆర్డీవో మహేష్ తెలిపారు. శనివారం చిన్న కోట్ల గ్రామానికి చెందిన పాపన్న, రఘురాం అనే రైతులు సాగు చేసుకుంటున్న పొలంలోనికి గతంలో చిన్న కోట్ల గ్రామం నుంచి రహదారి ఉండేది. రిజర్వాయర్ నిర్మాణం కారణంగా ముంపునకు గురి కావడంతో ఆ రహదారి నీటిలో మునిగిపోవడం జరిగిందని, ప్రత్యామ్నాయంగా మొగలి చెట్ల పల్లి నుండి వెళ్ళడానికి ఆ రైతులు ప్రయత్నించగా కొందరు రైతులు అడ్డుకుంటున్నట్లు వారు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బాధిత రైతు, సంబంధిత రైతులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టామన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణ స్వామి, పలువురు రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో చిన్న మార్కెట్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు డి.ఈ రమేష్ కుమార్ ఎంఈఓ గంగప్ప కళాశాల ప్రిన్సిపల్ అనురాధ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల లో ప్రిన్సిపల్ అనురాధ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకం కౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ,విద్యాశాఖ మాత్యులు లోకేష్, చొరవతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం హర్షనీయం అభినందనీయం అన్నారు. జూనియర్ కళాశాలలో నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించి విద్యార్థులు మానసికంగా శారికంగా దృఢంగా ఉండెందుకు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ పథకం ద్వారా విద్యార్థులు కళాశాలనే భోజనం చేసి వారు చదువులో నిమగ్నమైతే వారు భవిష్యత్తు బంగారు బాటలా ఉంటుందని అందుకోసం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మక తీసుకువచ్చిందని ఈ పథకాన్ని జూనియర్ కళాశాల విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, ఎంఈఓ గంగప్ప, కౌన్సిలర్ అయూబ్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టప్ప, అమరనాథ్, భాస్కర్, ప్రియా గంగాధర్, దుర్గా నవీన్, శ్రీధర్ ఆదినారాయణ, భాష తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి నాగమణి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో విద్యుత్ సర్కిల్ కార్యాలయం ప్రారంభం

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జిల్లా విద్యుత్ సర్కిల్ కార్యాలయం ప్రారంభమైంది. శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటు అయిన రెండు సంవత్సరాలు తర్వాత జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు తమ సొంత కార్యాలయాన్ని ప్రారంభించారు. పుట్టపర్తి పట్టణ సమీపంలోని దీన జనోదరణ కార్యాలయ ఆవరణంలో శనివారం ఉదయం విద్యుత్ శాఖ ఎస్సీ సురేంద్రబాబు దంపతులు హోమం నిర్వహించి కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. మధ్యాహ్నం శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ కార్యాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం ప్రారంభానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యుత్ శాఖ అధికారులు ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ సురేంద్రబాబు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి విడిపోయిన అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ సర్కిల్ కార్యాలయం శనివారం ఏర్పాటు చేయడం జరిగిందని, సర్కిల్ కార్యాలయానికి మొదటి ఎస్సీగా తాను రావడం సంతోషకరం అన్నారు. ప్రభుత్వం-శ్రీ సత్య సాయి ట్రస్టు సహకారం త్వరలో పూర్తిస్థాయిలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి నూతన కార్యాలయంలో తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎస్సీ సురేంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎగ్జిక్యూటివ్



ఇంజనీర్ శివరాం, కదిరి ఈఈ మోజస్ తోపాటు జిల్లాలోని పలువురు ఏడీలు, ఏఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో హనుమాన్ చాలీసా పారాయణ ప్రచార సమితి ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం శనివారం ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం జోన్ కమాండెంట్ ఎస్పీ డా. కొండా నరసింహారావు , దంపతుల శంఖారావంతో హనుమాన్ చాలీసా కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ధర్మ జాగరణ సమితి ఆలే శాంతి, భవద్గీత ఫౌండేషన్ బ్రహ్మశ్రీ గంగాధర శాస్త్రి, మంత్రాలయ పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థ శ్రీ పాదుల వారు మాట్లాడారు.అనంతరం హంపి పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ మహా స్వాములు మాట్లాడడం జరిగినది. ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ హనుమంతుని చరిత్ర హనుమంతుని జీవిత గాథ, హనుమంతుని విద్యార్థులకు ఆదర్శప్రాయుడుని విద్యార్థులు ఆయనని చూసి చాలా పాఠాలు నేర్చుకోవాలన్న విషయాన్ని పూర్తిగా తెలియజేశారు. బుద్ధిని ధైర్యాన్ని ఆత్మవి



శ్వాసాన్ని ప్రసాదించేవాడు హనుమంతులు అని ఉపదేశించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పుర ప్రముఖులకు ఆశీర్వాదం అందజేశారు. హనుమాన్ స్వామి భక్తులు, నగర ప్రముఖులు మాల ధారణ స్వాములు అందరూ ఈ కార్యక్రమంలో దాదాపుగా 20 వేల మంది విద్యార్థులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ స్వామి, సుంకు వేణుగోపాల్, ఆకుల రాఘవేంద్ర, ఎమ్రాల్డ్ రమణ, టీచర్ ప్రసాద్, సత్యనారాయణ కామర్స్ రఘు ,మురళి, రవి, హర్షద్ జైన్,



రామకృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం.. జిల్లాకు వరం..

**- కరవు ప్రాంతంలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది..**

**- రామగిరిలో పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత..**



**రామగిరి మేజర్ న్యూస్:** కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఒక వరం లాంటిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి జూనియర్ కళాశాలలో ఈ పథకాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా కళాశాలలో తరగతి గదులు, భవనాల్ని పరిశీలించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే అంశం మీద అవగాహన కల్పించి.. విద్యార్థులతో చర్చించారు. ఆ తర్వాత విద్యార్థులకు భోజనం వడ్డించి విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రామగిరి మండలం అత్యంత వెనుకబడిన ప్రాంతమని.. ఇక్కడ గతంలో చదువుకోవాలంటే సరైన పాఠశాలలు ఉండేవి కాదన్నారు. అందుకే ఆ రోజుల్లో పరిటాల రవీంద్ర పదవ తరగతి వరకు మాత్రమే చదువుకోగలిగారన్నారు. ఈ పరిస్థితిని గమనించి.. మండలంలో అనేక ప్రాంతాలకు పాఠశాలలు మరియు పేరూరులో గురుకుల పాఠశాల తీసుకొచ్చారన్నారు. వాటికి కొనసాగింపుగా పరిటాల రవిగారి ఆశయం మేరకు ఇక్కడ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జూనియర్ కళాశాల, 10ఎకరాల స్థలం డొనేట్ చేసి నసనకోటలో గురుకుల పాఠశాలలు, వాటికోసం అనేక భవనాలు నిర్మించి ఇచ్చామన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా పరిటాల రవీంద్ర భార్యగా ఈ ప్రాంతానికి సేవలందిస్తానని సునీత స్పష్టం చేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి కాలేజీలో మొత్తం 230మంది విద్యార్థులు, ఆత్మకూరు కాలేజీలో 200మంది విద్యార్థులకు ఇది ఉపయోగపడుతుం దన్నారు. వారంలో 6 రోజులు 6 రకాల మెనూ వడ్డిస్తారని.. గుడ్లు, వేరుసెనగ బెల్లం చిక్కీలు, రాగిజావ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. వచ్చే 4ఏళ్లలో రామగిరి జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, ఆటస్థలం, హాస్టల్ వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మాజీ ఎంపీపీ పరందామా యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, గుర్రం శ్రీనివాసులు, పూజారి అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

# 'నేటి దిన పత్రిక సూర్య' క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల విద్యాధికారి



మడకశిర, మేజర్ న్యూస్ : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ పాఠకుల మన్నన పొందుతున్న నేటి దిన పత్రిక సూర్య పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక పట్టణంలోని మండల విద్యా శాఖ కార్యాలయం లో శనివారం మండల విద్యాధికారి భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి మరియు పాత్రికేయులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ పాత్రికేయ బృందం,అర్బన్ రిపోర్టర్ శివ, రూరల్ రిపోర్టర్ ప్రభాకర్ రెడ్డి, విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# నిజానికి నిదర్శనం నేటి దినపత్రిక సూర్య



తాడిమర్రి , మేజర్ న్యూస్ : నిజానికి నిదర్శనం నేటి దిన పత్రిక సూర్య అని తెదేపా మండల కన్వీనర్ కూచి రాము తెలిపారు శనివారం మండల కేంద్రంలో ని తెదేపా కార్యాలయంలో తెదేపా మండల కన్వీనర్ కూచి రాము నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సరం క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య ఉన్నది ఉన్నట్లు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తేవడంలో నిష్పక్షపాతంగా పనిచేస్తుందని ప్రజల ఆదరణ చూరగొంటుంది అని అదేవిధంగా నిజాయితీగా సూర్య దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు .అనంతరం టిఎన్టియు సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష మాట్లాడుతూ ప్రస్తుతం నేటి దినపత్రిక సూర్య ప్రజల పక్షాన నడుస్తోందని ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యలను అధికారులకు తెలపడంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో చాలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ ,పకీర రెడ్డి ,శివంపల్లి రంగయ్య, మోదుగులకుంట పాపానాయుడు , దాసరి నాగేంద్ర ,పక్కిరిగాళ్ళ గణేష్, శివంపల్లి రమణ, చిల్లవారిపల్లి శివయ్య తదితరులు పాల్గొన్నారు

# నేటి దిన పత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రూరల్ సీఐ

మడకశిర, మేజర్, న్యూస్ : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ, పాఠకుల మన్నన పొందుతున్న నేటి దిన పత్రిక సూర్య క్యాలెండర్ ను రూరల్ సీఐ రాజ్ కుమార్ శనివారం స్థానిక పట్టణంలో ని పోలీస్ స్టేషన్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సూర్య పత్రిక యాజమాన్యానికి మరియు సిబ్బందికి అదేవిధంగా పాత్రికేయులకు ఆయన నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అర్బన్ రిపోర్టర్ శివ, రూరల్ రిపోర్టర్ ప్రభాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ పాత్రికేయ మిత్రులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్**




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి లు డిమాండ్ చేశారు. గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లుఇళ్ల స్థలాలు ఇచ్చి,పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం తక్షణమే ఇవ్వాలని కోరారు ఈ నెల 2 నుండి 10 వ తేదీ వరకు గ్రామాల్లో పేదలకు3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రచారం లో భాగంగా,పుట్టపర్తి జిల్లా సోమదేవుపల్లి లో ఏర్పాటు చేసిన భూ పోరాట కేంద్రాన్ని వారు పరిశీలన చేసి పేదలతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని కోరారు. సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఇస్తానని వాగ్దానం చేసిన రాష్ట్ర ప్రభుత్వము 25 60 కోట్ల రూపాయలు విడుదల చేసిందని, అయితే ఇందులో కూడా అనేక రకాలుగా నిబంధనలు పెట్టి పేదలకు గ్యాస్ ఇవ్వకుండా దూరం చేస్తున్నారని, ప్రజల వద్ద నుండి విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో 16072 కోట్ల రూపాయల భారాన్ని పేద ప్రజానీకం పై వేసిందని మండిపడ్డారు. పేదరికం పోవాలన్నా వాళ్ళ అవసరాలు తీరాలన్నా కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వాలు కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేసి ఖాళీగా ఉన్న అన్ని రకాల భూములను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు. సోమందేపల్లిలో సర్వే నెంబర్ 700 లో 3.95 లో పేదలు గుడిసెలు వేసుకుంటే అధికార టిడిపి నాయకులు పోలీసులు రెవెన్యూ అధికారుల సహాయంతో పేదల గుడిసెలపై దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈ సర్వే నెంబర్ లో ఉన్న పేదలందరూ కలిసి హైకోర్టును ఆశ్రయించిగా రెవెన్యూ పోలీసులు అందులో ప్రవేశించవద్దని ""స్టేటస్కో" ఆర్డర్ ఉందని, పేదలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అందరు తమ గుడిసెల్లో కాపురాలు కొనసాగించవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలస్వామి మాట్లాడుతూ పేదలందరితో ఈ నెల 10వ తేదీన పెద్ద ఎత్తున వ్యక్తిగత అర్జీలతో తహసీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. భూ పోరాట కేంద్రంలో వ్యక్తిగత అర్జీలు కూడా రాయడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నూర్జహాన్, మండల కార్యదర్శి అంజనమ్మ గోపాల్ నాయక్, రంగప్ప, తిమ్మయ్య, ముత్యాలమ్మ, ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

### సావిత్రిబాయి పూలేను

## ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సావిత్రిబాయి పూలే ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా నిలవాలని హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మహిళ టీచర్లు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేదిక పైకి పూజారి రమేష్ హెడ్మాస్టర్ ను మహిళా ఉపాధ్యాయులందరినీ కూడా ఆహ్వానించి, వారిద్వారా మహిళ ఉపాధ్యాయురాల పాత్రను వారు వివరించడం జరిగింది. అనంతరం మహిళా ఉపాధ్యాయులు కూడా సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను తెలుపుతూ, ఆమె చేసిన సేవలను కొనియాడారు. తదుపరి పాఠశాల విద్యార్థినీలు కూడా సావిత్రిబాయి చేసిన సేవలు గూర్చి మాట్లాడడం అందరిని ఆకట్టుకుంది. తదుపరి మహిళా ఉపాధ్యాయులందరినీ కూడా ఘనంగా సత్కరించారు. తదుపరి పాఠశాల హెడ్మాస్టర్ మేరీ వర కుమారి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం పెట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## చేనేత సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు గైకొనండి

**- ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేత కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ధర్మవరంలోఘన సన్మాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మిక సంఘం నాయకులు చేనేత సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చేనేత సమస్యలను శాసనసభలోను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి చేనేత పరిశ్రమ పరిరక్షణకు సహకరించాలని తెలిపార.,ప్రధానంగా చేనేత సమస్యలైనా బడ్జెట్లో నిధులు కేటాయింపు, నేతన్న నేస్తం అమలు చేయాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును వెంటనే అమలు చేయాలని తెలిపారు. చేనేతలకు ఒక లక్ష రూపాయలు రుణం ఇవ్వాలని,దరఖాస్తు చేసుకున్న అర్హులైన చేనేతలందరికీ పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని, చేనేతలకు ప్రత్యేకంగా హౌసింగ్ స్కీమ్ ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వాలని తెలిపారు.మర మగ్గాల్లో చేనేత రకాలు తయారు చేయకుండా చర్యలు తీసుకోవాలని తదితర సమస్యలన్నిటిని చేనేత వర్గానికి సంబంధించిన శాసనసభ్యులుగా తమరికి తెలుపుతూ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చేనేత పరిశ్రమ పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. తదుపరి 2025 సంవత్సరపు క్యాలెండర్ కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడగ వెంకట్ నారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు పోలా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు చెన్నంపల్లి శ్రీనివాసులు, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### భారీగా తరలిన

## చేనేత కులస్తులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తొగటవీర క్షత్రియ, దేవాంగం, పద్మశాలి తదితర చేనేత నేసే కులస్తులు ధర్మవరంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు జరుగు సన్మాన సభకు శనివారం నేసే కులస్తులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా డిసి ఈశ్వరయ్య సిసి హరిదాస్ మల్లీ శెట్టి రంగనాయకులు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కులస్తుడైన కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యే టికెట్ తెదేపా పార్టీ కేటాయించి గెలిపించుకుందని రాష్ట్రంలో ఒకే ఒక వ్యక్తిగా తమ కులస్తులు నందు వలన రాష్ట్ర వ్యాప్తంగా ధర్మవరంలో ఆయనకు ఘనంగా సన్మానించుకొని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదేవిధంగా చేనేత కులస్తులు పడుతున్న సమస్యలు తమ దృష్టికి తీసుకువెళ్లే ప్రభుత్వం నుండి సమస్యలు పరిష్కారానికి ఒక వేదికగా ఏర్పాటు చేసుకున్నామని అందుకోసమే మండల కేంద్రంలోని వందలాది మంది చేనేత కులస్తులు ఆ కార్యక్రమానికి వెళు ్తన్నామని తెలియజేశారు. చేనేత ఐక్యత వర్ధిల్లాలి ఐక్యత కోసం పాటుపడదాం చేనేతను అభివృద్ధి పరచుకుందాం అనే నినాదాలతో దాదాపు 30 వాహనాలలో పెద్ద ఎత్తున పట్టణ పురవీధుల గుండా ర్యాలీతో బయలుదేరి వెళ్లారు. ఇందులో డిసి లోకేష్, జడ్పిటిసి అశోక్, మంజునాథ్, బేతాళ రామాంజనేయులు, చింత సురేష్, రంగన్న గోపాల్, ఉపేంద్ర, గట్ట మహేంద్ర, గూడూరు రమేష్, హరి, ఎర్రజోడు లోకేష్, శ్రీకాంత్, ప్రసాద్, అశోక్, నరసింహులు, నారాయణస్వామి, మనోహర్, జగదీష్, రామాంజనేయులు, భాస్కర్, శ్రీనివాసులు, గోవిందు, సూరి, రత్నమ్మ, ఆంజనేయులు, తదితర వందలాదిమంది నేసే కులస్తులు ఉన్నారు.

### రాకెట్ల తండాలో

## ఆరోగ్య విషయాలపై అవగాహన

**-గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, గర్భంలో ఉన్నది ఆడ శిశువు అయితే భ్రూణా హత్యలకు పాల్పడుతున్నారని, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం బృణ హత్యలకు పాల్పడినా, వాటిని ప్రోత్సహించినా అలాంటి వారికి జైలు శిక్ష తోపాటు జరిమానా తప్పదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ హెచ్చరించారు. శనివారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాకెట్ల తండా అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించారు. ఇందులో భాగంగా హాజరైన గర్భవతులు, బాలింతలకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిలువరించి, బాలికలను చదువుల వైపు ప్రోత్సహించాలని సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్.ఎండి షఫీ తెలిపారు. బాల్య వివాహాలతో పిల్లలు చదువులకు దూరమై , వారి భవిష్యత్తు అంధకారమవుతుందని, తమ కాళ్ళపై తాము నిలబడే అవకాశం కోల్పోయి అన్ని విధాల ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. బాల్య వివాహాలతో టీనేజ్ ప్రెగ్నెన్సీలు ఏర్పడి అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని గుర్తు చేశారు. గర్భస్థ శిశువులు సరిగా ఎదగక మృత శిశువులు జన్మించడం, తక్కువ బరువు ఉన్న శిశువులకు జన్మనివ్వడం, పుట్టాక మృతి చెందడం లాంటివి జరుగుతున్నట్లు వివరించారు. బాల్య వివాహాలు చట్టం దృష్టిలో నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే జైలు శిక్షతోపాటు జరిమానా తప్పదని హెచ్చరించారు. లింగ వివక్ష నేరమని, ఆడ, మగ ఇద్దరూ సమానమన్న భావన తల్లిదండ్రులు కలిగి ఉండాలని చెప్పారు. కొంతమంది అబ్బాయిల మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని, గర్భంలో ఉన్నది ఆడ శిశు వైతే బృణ హత్యలకు పాల్పడుతున్నారని, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం దృష్టిలో బృణ హత్యలు నేరమని, అలాంటివి చేయించుకున్నా, ప్రోత్సహించినా జైలు శిక్ష తో పాటు జరిమానా తప్పవని గుర్తు చేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఆర్ బి ఎస్ కె స్క్రీనింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి, కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం పద్మావతి, అంగన్వాడీ కార్యకర్త సజ్జమ్మ, ఆశ కార్యకర్త, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కందికుంట

## వెంకటప్రసాద్‌కు ఘన సన్మానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ధర్మవరంలో జరిగిన నేసే కుల బాంధవుడు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి ఆధ్వర్యంలో డిసి ఈశ్వరయ్య డిసి లోకేష్, బండా శివా, గూడురు రమేషు, చింత రామాంజనేయులు, పూజారీ జగదీష్, చింతా సురేష్, రంగన గోపాల్, మాదన భాస్కర్, చింత సురేష్, గట్టు మహేంద్ర, మనోహర్, పల్లా నరసింహ, ఢాబా హేమంత్, అనిల్, రామాంజి, రంగన దామోదర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా సన్మానించారు.




# ప్రజా సంఘాల పేరుతో భూములు కబ్జా..

## - పేద మహిళలచేత మా బంధువులపై దాడి..
## - ఎమ్మెల్యే హస్తం ఉందనడం అవాస్తవం..
## - టీడీపీ నాయకుడు మోహన్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రజాసంఘాల పేరుతో పేద ప్రజల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మోహన్ ఆరోపించారు. శనివారం నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మోహన్ మాట్లాడుతూ.. వడ్డే హరి, తేజ, మౌనిక అనే వ్యక్తులు ప్రజాసంఘాల పేరుతో భూ కబ్జాలు చేస్తూ, ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయిస్తామని బెదిరించి, తమను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1986లో అనంతపురం రూరల్ మండలం రాజీవ్ కాలనీ సమీపంలో సర్వే నెంబర్ 58/6, 60 చెందిన భూమిని ప్రభుత్వం అప్పట్లో పేదలకు పట్టాల రూపంలో పంపిణీ చేసిందని తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకాలు, వన్ బి అడంగల్, ప్రభుత్వ పట్టాలు ఇలా అన్ని పత్రాలు ఉన్నప్పటికీ పేద ప్రజల భూమిని బెదిరింపుల ద్వారా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మహిళలను ఉసిగొల్పి భూమి యజమానుల పైన దాడులు చేయించారని వాపోయారు. ఈ భూమి విషయంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ జోక్యం ఉందన్న ఆరోపణలు అవాస్తవమని తెలియజేశారు. ఇలాంటి విషయాలను ఎమ్మెల్యే ప్రోత్సహించరని తెలుగుదేశం పార్టీ నాయకులు మోహన్ తెలిపారు. అనవసరంగా ఈ వ్యవహారంలోకి ఎమ్మెల్యేను లాగే ప్రయత్నం కొందరు మాజీ ప్రజాప్రతినిధులు చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు బాధితులకు న్యాయం చేయాలని మోహన్ డిమాండ్ చేశారు. అనంతరం టీడీపీ మహిళా నాయకురాలు భవాని మాట్లాడుతూ.. తమ తాతల కాలం నాటి భూమిని ప్రజాసంఘాల పేరుతో కొందరు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని, భూమికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు తమకు ఉన్నప్పటికీ.. ఓ మాజీ ప్రజాప్రతినిధి అండతో తమ భూమిని లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని బాధితురాలు భవాని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు రాజకీయాల్లాగే చేయాలని, పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకూడదని మాజీ ప్రజాప్రతినిధికి ఆమె సూచించారు. తమ భూమిని కాపాడుకోవడానికి ఎంత దూరమైనా వెళ్తామని, తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దళితవాడలోనూ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దళితుల ఆరాధ్య దైవం, రాజ్యాంగం రచించి దళితులకు రిజర్వేషన్ ఫలాలు అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతి దళితవాడలోనూ ప్రతిష్టించుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చెన్నోల్ల తిరుపాలు సూచించారు.దళిత సంఘాల ఆధ్వర్యంలో గార్లదిన్నె మండలం బుదేడు గ్రామంలోని ఎస్సీ కాలనిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు శనివారం భూమి పూజ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా. చెన్నోళ్ల తిరుపాలు మాట్లాడుతూ భారతదేశంలో ఏ దేవుడు ఈ దళితుల జీవితాలను మార్చలేదని, డా. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే దళితులకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, రంగాల్లో రిజర్వేషన్లు, హక్కులు కల్పించి మన జీవితాలనే మార్చిన మహానుభావుడని అన్నారు. ప్రతి దళిత గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి దళిత కుటుంబంలో అంబేద్కర్ ఫోటో పెట్టుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బండారు కుళ్లాయప్ప ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నెరమెట్ల ఎల్లన్న, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు,కదిరప్ప ఎమ్మార్పీస్ సీనియర్ నాయకులు, కల్లూరు ప్రసాద్ జేఏసీ నాయకులు, మెచ్చిరి జయప్రకాష్ ,ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, ముకుందాపురం నాగరాజు ,డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు, దళిత సంఘాల నాయకులు మందల పక్కిరప్ప ,హెచ్ లింగమయ్య, కొట్టాల రామాంజనేయులు ,బుదేడు రామాంజనేయులు ఓబులుపతి ,శ్రీనివాసులు ,మునయ్య , మళ్ళి,పెద్ద రామాంజనేయులు, నాగేంద్ర, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బాల బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది కిశోరి వికాసం

## - బాల బాలికలలో ఉన్నత విద్య ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి - కదిరి సీడీపీఓ రాధిక






**కదిరి, మేజర్ న్యూస్:** గ్రామాలలో జరిగే బాల్య వివాహాలు తగ్గించి వారిని చదువు దిశ గా నడిపించడానికి ప్రతి గ్రామంలో మహిళా పోలీస్ కన్వీనర్ గా కిశోరి బాలికల కమిటీ లను చేయాలని, కిశోర ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే ప్రతి అడు గులో సమష్టి కృషితో చేయూతనిద్దామని కదిరి సిడిపిఓ రాధిక పిలుపునిచ్చారు. కదిరి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు కార్యక్రమం నిర్వ హించారు. కిశోరి వికాసం కార్యక్రమంతో ప్రతి బాలిక భవి ష్యత్తును మెరుగుప రచడానికి ఓ మంచి అవకాశమని సిడిపిఓ పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకో గలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. 11-18 ఏళ్ల బాలిక లకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని సిడిపి రాధిక సూచించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం నుండి విచ్చే సిన ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి తెలిపారు. ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిం చడంతో పాటు, సమస్యల పరిష్కా రానికి కృషి చేయ నున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిం చుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు.కిషోరి బాలికల ఆరోగ్యం పోషణ రుతు శుభ్రత టీనేజ్ గర్భవతులు గురించి వివరించారు. మన రాష్ట్రం లో కిశోరి బాలికల స్థితి గతులు కిశోరి బాలికల కమిటీ చేయడంలో లైన్ డిపార్ట్మెంట్ లతో సమన్వయ పరిచి బాల్య వివాహాలను తగ్గించాలని కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసర ముందని అభిప్రాయ పడ్డారు. మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు, ప్రపంచానికి సవాళ్లుగా నిలుస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు సరైన అవగాహనతో సమష్టి కృషి అవసరమన్నారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. డ్రాప్ అవుట్స్ తిరిగి చదువుకొనేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచాలని చెప్పారు రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయా మాన్ని ప్రోత్సహిం చడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు కిషోరి బాలికల మానసిక శారీరక సమస్యల గురించి లెక్చరర్ నాగ జ్యోతి వివరించారు. పోక్సో చట్టం మహిళల భద్రత పీసీఎంఎ ఆక్ట్ గురించి మహిళా పోలీస్ విజయలక్ష్మి వివరించారు.

ఈ కార్యక్రమం లో మండల స్థాయి శిక్షకులు మండల ము లోని ప్రతి సచివాలయం నుండి జి ఎం ఎస్ కే వెల్ఫేర్, వైద్య సిబ్బంది, అసిస్టెంట్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా రెండవ దశ కాలువ లైనింగ్ పనులు నిలిపివేయాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి జగదీష్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంత జిల్లాలో హంద్రీనీవా సెకండ్ ఫేస్ పనుల్లో భాగంగా కాంక్రీట్ ద్వారా లైనింగ్ పనులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ హెచ్చరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద హంద్రీనీ వా కాలువకు చేపట్టిన లైనింగ్ పనులు నిలుపువేయాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ మాట్లాడుతూ... రాయలసీమ జిల్లాల్లో ఎక్కడైతే అతి తక్కువ వర్షపాతం వస్తుందో ఆ జిల్లాల్లో కృష్ణా జలాలను హంద్రీనీవా ద్వారా మరణించాలని తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని శివరామకృష్ణ నివేదిక ప్రకారం ఎన్టీఆర్ ప్రారంభిం చడం జరిగిందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిధులు కేటాయించి హంద్రీనీవా కాలువను త్రవించడం జరిగిందన్నారు. తద్వారా 40 టీఎంసీల నీటిని పెంచడం జరిగింద న్నారు. దీనిని చంద్రబాబు నాయుడు వెడల్పు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. త్రాగునీరు సాగునీరు కృష్ణాజిల్లాల ద్వారా మళ్లించడం వలన చాలా మంచి పని జరిగిందన్నారు. లక్షలాది ఎకరాల భూములు సాగు సాగు చేయడానికి భూగర్భ జలాల ద్వారా బోరు బావులు రీఛార్జ్ అయిందన్నారు. ప్రస్తుతం హంద్రీనీవా కాలువను వెడల్పు చేయకుండా సెకండ్ ఫేస్ పనుల్లో కాంక్రీట్ ద్వారా లైనింగ్ పనులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్టకరమన్నారు. లైనింగ్ పనుల ద్వారా కాంక్రీట్ పనులు చేయడం వలన భూగర్భ జలాలు ఇంకిపోవడం వల్ల బోరు బావులు కూడా రీఛార్జ్ కావన్నారు. ఏ ఉద్దేశంతో హంద్రీనీవా నిర్మించబడిందో ఆ ఉద్దేశం దెబ్బతింటుందన్నారు. హెచ్ ఎల్ సి కెనాల్ కు లైనింగ్ వేయాలని తద్వారా 32 టీఎంసీల నీటిని తుంగభద్ర నుంచి అందించాలని రైతు సంఘాలు,రాజకీయ పార్టీ అడుగుతుంటే అక్కడ లైనింగ్ వేయలేదన్నారు. హంద్రీనీవాకు సెకండ్ ఫ్లేస్ లో లైనింగ్ వెయ్యకుండా కాలువ వెడల్పు చేయాలని కోరడం జరిగిందన్నారు. లైనింగ్ పనులు వేయకుండా ఇంజనీర్లు పునరాలోచించుకొని ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాల న్నారు. లేనిపక్షంలో దానిని అడ్డగించే దానికి రైతులు, రైతు సంఘాలు, రాజకీయ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, . సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి, నరేంద్ర, విజయ్, రూరల్ మండల సిపిఐ కార్యదర్శి రమేష్, సహకార దర్శి నరేష్, రైతు సంఘం నాయకులు చలపతి, వెంకట రాముడు, కుళ్లాయి స్వామి, రెడ్డప్ప, నారాయణస్వామి, దుర్గాప్రసాద్, రాజు, మహేష్, ఆత్మకూరు మండల కార్యదర్శి నీళ్లపాళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 300 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం

## - ఎస్సై వలిబాష



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నల్లగుట్ట పల్లి తండా శివారులో 300 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం చేసినట్లు ఎస్సై వలి బాషా తెలిపారు. శనివారం ఉదయం తండా సమీపంలో నాటు సారా వండుతున్నారన్న సమాచారంతో తన సిబ్బందితో అక్కడికి చేరుకొని నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం పానీయాన్ని పారవేసి,10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.నిందితుడు రమేష్ నాయక్ పరారీ లో ఉన్నాడని,కేసు నమోదు చేయడం జరిగిందని తెలి పారు. ఈ కార్యక్ర మంలో ఎస్సైతో పాటు కానిస్టేబుల్ జనార్ధన్ రెడ్డి,హోం గార్డులు కుమార్ బాబు,రాజు పాల్గొన్నారు.

# బ్యాంకులకు కేటాయించిన స్వయం ఉపాధి రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురము మేజర్ న్యూస్:**
బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 పరిధిలో ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకులకు కేటాయించిన రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా బ్యాక్వర్డ్ క్లాసెస్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద జిల్లాకు 1,728 యూనిట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లాలో 13 బ్యాంకుల పరిధిలో యూనిట్ల కింద అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 2 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ కలిగినవి 1,228 యూనిట్లు, 2 నుంచి 3 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ కలిగినవి 368 యూనిట్లు, 3 లక్షల నుంచి 5 లక్షల రూపాయలు యూనిట్ కాస్ట్ కలిగిన యూనిట్లు 132 జిల్లాకు మంజూరు కావడం జరిగిందన్నారు. ఆయా బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలను చిత్తశుద్ధితో పనిచేసి పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభు త్వం ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని భావిస్తోందని, ప్రభుత్వ లక్ష్యానికి అను గుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో వెనుకబడిన వారిని గుర్తించి ముందుకు తీసుకురావాలని, అర్హులైన వారికి ఉన్న సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్లైన్లో సైట్ ఓపెన్ కావడం జరుగుతుందని, మీసేవ, సచివాలయంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈబీసీ నిరుద్యోగ యువకులకు జనరిక్ మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం జరుగుతోందని, యూనిట్ కాస్ట్ 8 లక్షల రూపాయలు ఉండగా, సబ్సిడీ 4 లక్షల రూపాయలు, బ్యాంకు రుణం 4 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాకు 72 జనరిక్ మెడికల్ షాప్లు మంజూరు కావడం జరిగిందని, అర్హత కలిగిన బిసి, ఈబీసీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరిక్ మెడికల్ షాప్ లపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎల్డీఎం నర్సింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఫిషరీస్ టిడిపి శ్రీనివాస్ నాయక్, డిసిసిబి సీఈవో సురేఖ రాణి, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవిద్యార్థులకు ఆకలి తీరుస్తూ ఉన్నత చదువులు అందించటమే టిడిపి లక్ష్యం

**- ఎమ్మెల్యే అమిలినేని - కళాశాలలో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తాం**

**- పేద విద్యార్థి చరణ్ చదువు బాధ్యత నాదే**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలలో చదువుకునే పేద విద్యార్థుల ఆకలితీరుస్తూ వారికి ఉన్నత చదువులు అందించడం టిడిపి పార్టీ లక్ష్యమని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పి ప్రభుత్వజూనియర్ కళాశాల లో శనివారం డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొదట పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ వారి పేదరికం కారణంగా వాటికి స్వస్తి పలికే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులదృష్ట ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న డొక్కాసీతమ్మ మధ్యాభోజనం పథకాన్ని ఏర్పాటు చేసిందని భోజనంవృధా కాకుండా ప్రతి ఇంటర్మీడియట్ విద్యార్థి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతచదువులు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. నాయకులు,అధ్యాపకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని జ్యోతి ప్రజ్వలన చేసి, మధ్యాహ్నభోజనం ప్రారంభించారు. భోజనం తిని నాణ్యత బాగుందని ఇలాగే కొనసాగించాలన్నారు. తల్లికి వందనం పథకానికి సంబంధించిన విధి, విధానాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో తనని గెలిపించారని వారికి అభివృద్ధి చేయాలన్న కృతనిశ్చయంతో తాను ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని అధికారులు నిర్లక్ష్యం వీడి అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నివేదికలను సిద్ధంచేసి పంపించాలన్నారు. ఆనివేదికలను మంత్రులకు ఉన్నతస్థాయి అధికారులకు విన్నవించి అభివృద్ధి కార్యక్రమాలు త్వర, త్వరగా జరిగేలా చూస్తామన్నారు. కుందుర్పి జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సు ఏర్పాటు చేయాలన్న విద్యార్థుల విజ్ఞప్తి మేరకు విద్యాశాఖమంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటయ్యేలా చూస్తా అన్నారు. కళాశాలలో అవసరమైన టాయిలెట్లు నిర్మించే బాధ్యత తీసుకుంటాన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తు నిర్మించు కోవాలని, ప్రభుత్వ కళాశాలలో చదుకుని, విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూసుకోవాల న్నారు. మండల కేంద్రంలో మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాల స్వంతభవనం ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని త్వరలోనే నిర్మాణం పనులు ప్రారంభిస్తామని, స్థలదాత పాముజాతి గంగమ్మ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుందుర్పిలో డిగ్రీకళాశాల ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూస్తాని ఎమ్మెల్యే హామీఇచ్చారు. విద్యార్థి చరణ్ తేజ్ తనకు ఉన్నత చదువుచదవాలని ఉందని అయితే తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం, తల్లి వికలాంగురాలు కావడం వచ్చే పింఛన్ తోనే కుటుంబం నెట్టుకు వస్తున్నామని తన చదువుకు సహకరించాలని కోరగా వచ్చేవిద్యా సంవత్సరం నుంచి విద్యార్థి చదువుకు మొత్తం ఖర్చు తామే భరిస్తాని భరోసా ఇచ్చారు. కళాశాలలో విద్యార్థుల సౌకర్యంకోసం ఆర్వో ప్లాంటు, కంప్యూటర్ శిక్షణ కోసం కంప్యూటర్ లు తన సొంత నిధులతో అందుబాటులోకి తెస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి మల్లికార్జున జాతీయయాదవ్ సంఘం జిల్లా నాయకులు కుబేర్ యాదవ్, తహశీల్దార్ శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారులు ఓబుళపతి, తిప్పేస్వామీ, కళాశాల విద్యాకమిటీ చైర్మన్ రాంబాబు, హైస్కూల్ ఇన్చార్జి ఉపాధ్యాయులు శోభన్ బాబు, మాజీ జెడ్పిటిసి మల్లికార్జున, కుందుర్పి మండ్లి చెరువు కమిటీ చైర్మన్ రామ్మూర్తినాయుడు, ఉపాధ్యక్షులు లోకేష్, టిడిపి మండల కన్వీనర్ ధనంజయ, టీడీపీ నాయకులు రఘువేంద్ర బాబు, మల్లికార్జున్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తాహిర్ భాషా, కుబేర్ యాదవ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు అనేక మంది టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# షేక్షానిపల్లిలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని షేక్షాన్పిపల్లి గ్రామంలో శనివారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ పర్యవేక్షణలో పశు వైద్యాధికారి బి శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ 90 శాతం కచ్చితంగా పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ పథకానికి ప్రజల్లో అవగాహన కనిపిస్తున్నట్లు తెలిపారు. మంచి పశువుల ఎన్నికకు పశువులన్నింటినీ పరీక్షించుట కొరకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేయి దూడలను పొందే ఈ లింగ నిర్ధారిత వీర్యం సూదులను ప్రభుత్వం సరఫరా చేస్తుందని చెప్పారు. విదేశీ సంతతి జాతులనే కాకుండా స్వదేశీ జాతులైన గిర్, సాహివాల్, తార్ప ర్కార్, వంటి కావలసిన బ్రీడ్ లను ఎంపిక చేసుకునే అవకాశం ఉండటం, పుట్టేది పేయి దూడ కనుక ఈత సమయంలో ఆవుకు కష్టం లేకుండా ఈనడం, పుట్టే పేయుదుడ చూడి నిలిస్తే 20 శాతం అధిక పాల నిచ్చే శక్తి కలిగి ఉండటం ప్రత్యేక లాభదాయకమైన అంశములుగా పేర్కొన్నారు. గ్రామంలో పశువులలో చూడి నిర్ధారణ, తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదుకు రాని సుమారు 45 పశువులకు గర్భకోశ వ్యాధుల గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. నట్టల నివారణ మందులు తాపారు. 21 దాకా సాధారణ కేసులను పరిశీలించి అవసరమైన వైద్యం అందించి పశుపోషకులకు సలహాలు సూచనలు ఇచ్చారు. తరగతి గదుల్లో నేర్చుకున్న విద్యను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు సుమారు 12మంది అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వద్ద ప్రత్యేక శిక్షణ పొందారు. పాడి పశువులలో మంచి కట్టు శాతం రావడానికి ఆఖరు దశలో ఉన్నప్పుడు కృత్రిమ గర్భధారణ చేయిస్తే మాత్రమే చూడి నిలుస్తుందని తెలుసుకోవడం, సుమారు 10 ,15 ఎద లక్షణాలు ఉన్నప్పటికీ 2, 3 చూపిన ఆ పశువు ఎదలో ఉందని రైతు తెలుసుకోవడం, స్థానికంగా విరివిగా లభ్యమగుచున్న శుభాబుల్ ఆకు వాడకం, ఈనెల 3 నెలల లోపే కృత్రిమ గర్భధారణ చేయించడం, ఎద సూది చేసిన తర్వాత 20 రోజులపాటు బెల్లం నీళ్లు, టెంకాయ నీళ్లు లాంటివి త్రాగించడం, రోజుకి 100 గ్రాముల ఎముకల పొడి తినిపించడం, మునగాకు, కరివేపాకు మేపడం లాంటి చిన్న చిన్న చిట్కాలు పాటించడం లాంటి విషయాల పట్ల రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. గర్భకోశ వ్యాధులతో ఉన్నవాటిని, ఎద లక్షణాల పశువులను, చూడి పశువులను చూపించే తగు జాగ్రత్తలు, నివారణ చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఏహెచ్ఏ లకు పశువైద్యులకు శిక్షణలో భాగంగా మెలుకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ సిరాజుద్దీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను అడిగిన గంటలోపే సిమెంట్ రోడ్డు పనులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో బోయవీధిలో సిమెంట్ రోడ్డు వేయాలని కాలనీ ప్రజలు ఎమ్మెల్యేకి విన్నవించారు. విన్నవించిన గంటలోపే అందుకు సంబంధించి పనులను ప్రారంభించిన సంఘటన మండల కేంద్రంలో కుందుర్పిలో జరిగింది. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించడానికి శనివారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేందర్ బాబు కుందుర్పి జూనియర్ కాలేజీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు బోయవీధి ప్రజలు తమ కాలినిలో సిమెంట్ రోడ్ కావాలని కాలనీవాసులు చాలా ఇబ్బంది పడుతున్నట్టు ఆయన విన్నవించారు. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సమస్య విన్నగంటలోపే సిమెంట్ రోడ్డు వేయటానికి ఏర్ సంబంధించి కొలతలు తీసుకునే ప్రక్రియను ప్రారంభించారు. ఎమ్మెల్యేకి విన్నవించిన గంటలలోపే అందుకు సంబంధించిన పనులు ప్రారంభించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు 35శాతం ప్రభుత్వ రాయితీ



**ఔత్సాహికులు, నిరుద్యోగుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం**

**ఉద్యాన అధికారి తలారి నెట్టికంటయ్య**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆహార శుద్ధి కమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ) కింద పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తి కలిగిన ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవాలని ఉరవకొండ ఉద్యాన శాఖ అధికారి తలారి నెట్టికంటయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని ఉద్యాన శాఖ కార్యాలయంలో ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఈడి బిఎంవి నరసింహారావు ఆదేశాల మేరకు ఉద్యాన అధికారి తలారి నట్టికంటయ్య శనివారం సంబంధిత వివరాలను వెల్లడించారు. 18 ఏళ్ల నిండిన ఔత్సాహిక వ్యాపారవేత్తలు, యువత, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, డ్వాక్రా సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు వారికి పరిశ్రమల ఏర్పాటుకు అర్హత ఉన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పరిశ్రమ విలువలో లబ్ధిదారుల వాటా పది శాతం భరిస్తే, 35 శాతం ప్రభుత్వం తరపున రాయితీ అందిస్తుందని సూచించారు. మిగతా 55 శాతం బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. అర్హత ఉన్నవారు ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నట్లు తెలిపారు. చిన్నపాటి కుటీర పరిశ్రమ ద్వారా స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరో నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఉద్యాన అధికారి నెట్టికంటయ్య తెలిపారు. వివరాల కోసం 9553426060 మొబైల్ నంబర్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# సైబర్ నేరాల జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని 29వ వార్డు భాగ్యనగర్ నందు శనివారం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రామాంజినేయులు (అంజి) ఆధ్వర్యంలో వన్ టౌన్ సిఐ మనోహర్ ప్రజలకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు మరియు యువత మద్యం, గంజాయి వంటి వాటికి అలవాటు పడకుండా తల్లిదండ్రులు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వలన జరిగే ఆత్మహత్యలు వాటి నివారణ, వార్డులో ఏదేని సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే 100, 112 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలన్నారు. ప్రజలు ఊరికి వెళ్ళినప్పుడు వారి ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇళ్లకు ఇంటర్ లాకింగ్ తాళాలు వేయడం ద్వారా ఏ విధంగా దొంగతనాలు జరగకుండా కాపాడుకోవచ్చు అనే అంశంలో భాగంగా వాటిని సిఐ వార్డులోకి తీసుకొని వచ్చి ప్రజలకు చూపించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలి ఏ విధంగా ఉపయోగిస్తే దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవచ్చు అనే అంశాల మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.







# ఎమ్మెల్యే కందికుంటకు చేనేతల ఘన సన్మానం















## తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయలసీమ జిల్లాల ఇన్చార్జిగా ధనుంజయ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అలాగే రాయలసీమ జిల్లాల ఇన్చార్జిగా అనంతపురం కు చెందిన ధనుంజయ నియమితులయ్యారు. ఈ నెలలో విశాఖపట్నంలో జరిగే మెగా ఈవెంట్ కార్యక్రమంలో తెలుగు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమంలో నియామక పత్రం ఇవ్వడం జరుగుతుందని ధనుంజయ తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం కు చెందిన పలువురు ప్రముఖులు సినీ అభిమానులు ధనుంజయకు అభినందనలు తెలిపారు.

## మండల అధ్యక్షుడు బాబ్జాన్‌ను సన్మానించిన బిజెపి రాష్ట్ర నాయకులు



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్:ఇటీవల జరిగిన ఎన్పీ కుంట మండల కార్యవర్గ సమావేశంలో షేక్ బాబ్జాన్ ను బీజేపీ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం విదితమే. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా మండల నాయకులు కలిసిన సందర్భంలో షేక్ బాబ్జాన్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడు సన్మానించారు. పార్టీ ఆదేశానుసారం నడుచుకోవాలని,స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉత్తమ్ రెడ్డి,అశోక్ కుమార్,గురివిరెడ్డి,చాంద్ బాషా, రమణ తదితరులు పాల్గొన్నారు.

## 6, 7వ తేదీలలో ఇజ్తేమ జరుగు స్థలాన్ని పర్యవేక్షించిన వైసిపి నాయకులు



హిందూపురం టౌన్. మేజర్ న్యూస్ : ఈ నెల 6, 7వ తేదీలలో హిందూపురం పరిగి రోడ్డులో మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో భారీగా నిర్వహిస్తున్న ఇజ్తేమ గాహ్ కార్యక్రమంలో భాగంగా, మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు ఇజ్తేమ ప్రాంతంలో ప్రత్యేక ప్రార్థనల్లో వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన భోజనం స్టాల్లు, పార్కింగ్ తదితర ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సాదిక్, మతవల్లిలు బాష, రఫిక్, ఖలీం, హుమయున్, జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ చాంద్ బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ జాబిఉల్లా, రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, నక్కలపల్లి శ్రీరామ రెడ్డి, కౌన్సిలర్లు డిష్ నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, వార్డు ఇంచార్జులు అయూబ్ బేగ్, ఫారూక్, ఆసిఫ్ ఖాన్, డిష్ చాందు, దాదు, నాయకులు సడ్లపల్లి శబరీష్ రెడ్డి, షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించి సురక్షితంగా గమ్యాలు చేరుకోండి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టి రోడ్డు సేఫ్టీపై అవగాహన చేశారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని... కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. అదేవిధంగా... సైబర్ మోసాలు, గంజాయి- అనర్థాలపై ప్రజలకు తెలియజేశారు.

# కార్యకర్తలకు అండగా వైసిపి నాయకులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు మోతుకపల్లికి చెందిన వైసిపి సీనియర్ కార్యకర్త అశ్వర్థ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి మోతుకపల్లిలోని అశ్వర్థ నివాసానికి వెళ్లి అతడిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసి, అనంతరం వైద్యానికి తనవంతుగా ఎప్పుడు సహాయం చేస్తానని తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త సతీష్ రెడ్డి తండ్రి శ్రీరామ రెడ్డి కి ప్రమాదవశాత్తు చెయ్యి ప్రాక్చర్ అయిందన్న విషయం తెలుసుకున్న వేణు రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, వార్డు ఇంచార్జ్ న్యాత రెడ్డి, వార్డు నాయకులు నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి, గోవిందప్ప, వెంకటేష్, రామకృష్ణ,



మురళి, రామాంజినేయులు, ఆదినారాయణ, మధు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించి..కదిరి అభివృద్ధికి దోహదపడండి

**- ఖాళీ స్థలాలకు పన్నులు చెల్లించాలి - మున్సిపాల్టీకి 10కోట్ల మేర బకాయిలు చెల్లించాలి**

**- పన్నులు చెల్లించకపోతే కరెంటు,నీరును బంద్ చేస్తాం - మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్**

కదిరి, మేజర్‌న్యూస్ : పట్టణ వాసులు తమకు సంబందించిన ఖాళీ స్థలాలకు సంబందించి పన్నులు, ఇంటి, తాగునీటి పన్నులు చెల్లించి కదిరి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ పట్టణ వాసులను కోరారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో కమిషనర్ కిరణ్‌కుమార్‌తో పాటు సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు మాట్లాడారు. కమిషనర్‌మాట్లాడుతూ శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధి, పన్నుల చెల్లింపుపై మున్సిపల్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారన్నారు. మున్సిపాల్టీలో ఖాళీ స్థలాలకు సంబందించి యజమానులు పన్నులు చెల్లించాలన్నారు. వీఎల్‌టీ పన్నులు చెల్లిస్తే ఆస్తికి సంబందించి ఎలాంటి క్రయ, విక్రయాలకు అభ్యంతరం లేకుండా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే లీగల్ సమస్య కూడా ఉండదని సూచించారు. లక్ష రూపాయలు ఆస్తి ఉంటే కేవలం 0.2 పన్ను (రూ.200) మాత్రమే మున్సిపాల్టీకి చెల్లించాలని తెలిపారు. పట్టణ వాసులు ప్రాపర్టీ, నీటి పన్నులు మున్సిపాల్టీకి రూ.10కోట్లు చెల్లించాల్సివుందని తెలిపారు. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే మున్సిపాల్టీకి ఆదాయమన్నారు. పన్నులను చెల్లించని వారిని గుర్తించి మొదటగా రెడ్ నోటీస్ ఇస్తామని, ఆపై ఆ ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, ఇంటి కొళాయి కనెక్షన్ ఉంటే కట్ చేయడంతో పాటు వీధిలోని చెత్తడబ్బాలు వారి ఇంటి ముందు పెట్టి చెత్తను వేయడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. మున్సిపాల్టీ అభివృద్ది చెందాలంటే పట్టణ వాసులు పన్నులు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల ఆస్తులకు



సంబందించి రిజిస్టర్ కావడం లేదన్నది అపోహ మాత్రమే అన్నారు. పట్టణ వాసులు ఇల్లు కట్టాలంటే ఎలా ఆలోచిస్తారో.. అది ప్రభుత్వ భూమినా, అసైన్డ్‌నా, పక్కా రిజిస్టర్‌నా ఆలోచిస్తారన్నారు. అదే సమయంలో మున్సిపాల్టీకి పన్నులు కూడా అదే విధంగా ఆలోచించి పన్నులు చెల్లించాలన్నారు. ఇకపై మున్సిపాల్టీకి వీఎల్‌టీ ట్యాక్స్ చెల్లించాలని,ఆపై రిజిస్టార్ చేస్తామన్నారు. వీఎల్‌టి చెల్లిస్తే ఆ హక్కు రిజిస్టర్ అయిన వ్యక్తిపై ఉంటుందని తెలిపారు. అలాగే రిజిస్టర్ కాపీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు మున్సిపాల్టీలో కూడా అందించాలని సూచించారు. పట్టణంలోని హొటళ్లు, దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకొంటామని తెలిపారు. కవర్లు విక్రయిస్తే వారికి జరినామాలు విధించడం, ఆపై షాపులు, హొటళ్లు సీజ్ చేస్తామన్నారు. ప్లాస్టిక్ వాడకం ఎక్కువ వినియోగించడం వలనే పట్టణ వాసులు రోగాల బారిన పడుతున్నారని, పట్టణ వాసులు సైతం ప్లాస్టిక్‌ను వాడకాన్ని నిరోధించాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ కోరారు.

## వైద్య , ఆరోగ్య శాఖ కడప జోన్ 4 పరిధిలో 15 ఫార్మాసిస్టు పోస్టుల భర్తీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రాంతీయ సంచాలకులు వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం కడప జోన్ 4 వారి పరిధిలోని 15 ఫార్మసిస్ట్ పోస్ట్ ల ఉద్యోగములను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ప్రాంతీయ సంచాలకులు కడప వారు కోరడమైనది, ఈ ఉద్యోగములకు సంబంధించి దరఖాస్తు నమూనా మరియు ఇతర వివరములను %ఫ్త్రీజూ:ఏటఎ. ఖజూ. స్త్రశీజ. ఙఅ%/ వెబ్సైట్ నందు ఉంచడమైనదని అభ్యర్థులు దరఖాస్తును వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకుని భర్తీ చేసిన దరఖాస్తు తో పాటు నిర్దేశించిన దరఖాస్తు రుసుమును మరియు సంబంధించిన సర్టిఫికెట్లను జతపరిచి 04-01-2025 వ తేదీ నుండి 17-01-2025 వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల దరఖాస్తులను ప్రాంతీయ సంచాలకులు, వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము, కడప నందు అందజేయవలసినదిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బీ దేవి ఒక ప్రకటనలో తెలిపారు,

నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోరని , అలాగే ప్రభుత్వ సెలవు దినాలైన జనవరి 5 , మరియు 12,13,14,15 తేదీలలో కార్యాలయం లో దరఖాస్తులు తీసుకో బడదని తెలియజేశారు.

## ఆరోగ్యం పరమమం ధనం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆరోగ్యం పరమమం ధనం కార్యక్రమములో భాగముగా గత 15 రోజులుగా జిల్లాలో గల వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేయుచున్న కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లకు డిసెంబర్ 16వ తేది 2024 నుండి జనవరి 2025 వరకు యోగా శిక్షణా తరగతులు నేటితో ముగిసాయి. డా౹౹. ఇ.బి.దేవి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిణి 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రాక్టికల్స్ మరియు పరీక్షలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి గారు యోగా శిక్షణ గురించి మాట్లాడుతూ ఆరోగ్యవంతులుగా ఉండడానికి ప్రతి ఒక్కరు ప్రతి రోజు యోగా అభ్యాసం చెయ్యాలని, కొంత సమయాన్ని యోగ చేయ్యడం కొరకు కేటాయించుకోవాలని అప్పుడే మన అరోగ్యం మన చేతిలో ఉంటుంది అని తెలియజేసారు, అందరికి యోగ విద్య నేర్పించాలని తెలిపారు.

నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ రవి శంకర్ యోగా శిక్షణ పూర్తి చేసుకున్న కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ల తమ విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో గల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి రోజు యోగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ యోగా ముగింపు శిక్షణా కార్యక్రమానికి డా. నవీన్, సూపరింటెండెంట్, హాస్పిటల్ ,డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, ఎన్ సి డి ప్రేంకుమార్ పాల్గొన్నారు.





## పేదలకు అండగా నిలుస్తున్న

# ఖిద్మత్ బ్యాంక్ సేవలు ఎనలేనివి

### - అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : పేదల సుఖదుఃఖాలలో అండగా నిలుస్తున్న ఖిద్మత్ బ్యాంక్ సేవలు ఎనలేనివని అనంతరం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం స్పష్టం చేశారు. శనివారం బ్యాంక్ వెయ్యి అకౌంట్లను చేరుకున్న నేపథ్యంలో, 5000 నుంచి ప్రారంభమైన బ్యాంకు లావాదేవీలను ఐదు కోట్ల టర్నోవర్ చేసినందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కు అండగా నిలవడం దైవ కార్యమని పిలుపునిచ్చారు. ఎలాంటి వడ్డీ లేకుండా పేదలకు రుణాలను అందించి వారు ఆర్థికంగా ఎదిగేందుకు ఖిద్మత్ బ్యాంక్ ఎంతో తోడ్పాటును అందిస్తోందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా సంబరాలను జరుపుకున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని కొక్కంటి క్రాస్ కు చెందిన సత్యన్నసేన, ఎస్ టి యు సంఘం ఆధ్వర్యంలో శనివారం నల్లగుట్టపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 28 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. సత్యన్న సేన సభ్యులు సంకు వెంకటరమణ మాట్లాడుతూ సమాజ సేవ కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని కోరారు. ఎస్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ 77 సంవత్సరాల ఉద్యమ చరిత్రలో ఎస్టీయూ సంఘం నిపుణుల చేత తయారు చేసిన స్టడీ మెటీరియల్ ను గ్రామీణ విద్యార్థుల కోసం వారు మంచి మార్కులు సాధించాలన్న ఉద్దేశంతో పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. స్టడీ మెటీరియల్ విద్యార్థులకు నిలిచిన సత్యన్న సేన టీం, ఎస్ టి యు సంఘమునకు ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సత్యన్న సేన సభ్యులు డాక్టర్ విశ్వనాథ్, ఎస్ టి యు సంఘం జిల్లా నాయకులు ఎన్ వి ఎన్ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుండి ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు అర్చనలు లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ధూప, దీప నైవేద్యం సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కు బడులు చెల్లించి, తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తాదులకు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేశారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బాలేపల్లి తండా పరిధి లో పేకాట ఆడుతున్న స్థావరాలపై దాడులు చేసి వారి నుంచి 2800 రూపాయలు నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం తో పాటు నలుగురిని అదుపులోకి తీసుకుని, ఐదుగురు పరారు అయినట్లు ఎస్సై మక్బుల్ భాష తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ నిర్వహిస్తున్న సమాచారం ఇవ్వాలనివారి వివరాలు గోప్యంగా ఉంచుతున్నట్లు ఎస్సై తెలిపారు.



# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి..





### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

నార్పల,మేజర్ న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభమైంది. శనివారం నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉందా, మీ ఇంట్లో కన్నా బాగా చేస్తున్నారా, విద్యాబోధన ఎలా ఉంది అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట మనషులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం మెనూ ప్రకారం మంచిగా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను జూనియర్ కళాశాలల్లో అమలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో 23 జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను అమలు చేయడం జరుగుతోందని, మొత్తం 11,244 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. మోడల్ స్కూల్స్ లో కూడా మధ్యాహ్న భోజనాన్ని త్వరలో సంపూర్ణంగా అమలు చేస్తామన్నారు. న్యూట్రిషన్ ఫుడ్ పిల్లలకి అందజేయాలని, అటెండెన్స్ శాతం పెంచాలని, డ్రాపౌట్ తగ్గించాలని, కళాశాలల్లో ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయాలనేది ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల పూర్తిగా చదువుపై దృష్టి పెట్టి ఇంటర్ ని పూర్తి చేయాలని, డిగ్రీ కూడా చదివి మంచి ఉద్యోగం తెచ్చుకుని మంచి పౌరుడు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఈవో వెంకటరమణ నాయక్, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, సర్పంచ్ ఎం.సుప్రియ, తహసీల్దార్ అరుణకుమారి, ఎంఈఓ కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపల్ బాలప్ప, హెడ్మాస్టర్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ మూర్తి, మండల నాయకులు ఎ.ఆంజనేయులు, ఎ. విజయ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చట్టాలను నిర్మూలించి రైతులకు న్యాయం చేయాలి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ - ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు

రాయదుర్గం, మేజర్ న్యూస్ :వ్యవసాయ నల్లచట్టాలను రద్దుచేశామని చెబుతూనే మరోవైపు దొడ్డి దారిన రైతు వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగించడం దుర్మార్గం. రైతు వ్యతిరేక చట్టాలపై సమగ్ర విచారణ జరిపి పూర్తి స్థాయిలో నిర్మూలించి రైతులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయదుర్గంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతులు చేస్తున్న ధర్నా పై ఢిల్లీ హైకోర్టు కేంద్ర ప్రభుత్వానికి మొటిక్కాయలు వేసినా వారి వైఖరిలో మార్పు లేకపోవడం సిగ్గుచేటన్నారు. గత 40 రోజులుగా ఢిల్లీ సరిహద్దులో పోరాటం చేస్తున్న జగదీష్ సింగ్ ఆరోగ్యం క్షీణిస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం రైతులపై వారికున్న గౌరవభావం ఏపాటిదో అర్థం అవుతోందన్నారు. ఇప్పటికే నలుగురు రైతులు దుర్మరణం పాలయ్యారని, వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే రైతుల డిమాండ్లు పరిష్కరించకపోతే కేంద్ర ప్రభుత్వానికి సీపీఐ తరపున తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. అలాగే ఈనెల 6,7 తేదీల్లో రాయదుర్గంలో జరిగే ఏఐవైఎఫ్ 20వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం పట్టణంలోని వాల్మీకి నగర్ లో బొంత డేరాల్లో నివాసం ఉంటున్న బేడబుడగ జంగం ప్రజల జీవన విధానాన్ని స్వయంగా పరిశీలించి, అడిగి తెలుసుకున్నారు. సంచార జీవనం ద్వారా బతుకు ఈడ్చుతున్న బుడగ బేడజంగమ లకు



50 ఏళ్లుగా ప్రభుత్వ గృహాలు మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఓటర్ ఐడీ కార్డులు ఉన్నా ప్రభుత్వాలు వారిని ఆదుకోవడంలో విఫలం చెందాయని ఆరోపించారు. బొంత డేరాలకు విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్న ప్రభుత్వాలు వారికి పథకాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బేడ బుడగ జంగం వారు పలు రాష్ట్రాల్లో ఎస్టీ లుగా గుర్తించినా, మన రాష్ట్రంలో మాత్రం వారినిపట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా వారిని ఎస్టీలుగా గుర్తించి, అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష కుమార్, స్థానిక నాయకులు కొట్రేష్, సీపీఐ మరియు ఏపీరైతు సంఘం, ఏఐవైఎఫ్ నాయకులు తిప్పేస్వామి, నరసింహులు, దేవ, మోహన్, తేజ, కుమార్, నాగయ్య, వన్నూరుస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని నాలుగు గొర్రెలు మృతి

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పి బ్యాడిగిర జాతీయ రహదారిలో శనివారం రాత్రి 7 గంటల సమయంలో గొర్రెల మంద ను ఆటో ఢీకొని ఇద్దరికీ రక్త గాయాలు కాగా నాలుగు గొర్రెలు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఎర్రగడ్డలు అమ్ముకొని అగళి నుంచి శిరవైపు ఆటో లో తన స్వగ్రామం దావూద్ పాళ్యకు వెళుతుండగా, బ్యాడిగె ర సమీపాన రహదారిపై గొర్రెలను మేపుకుంటూ గొర్రెల యజమాని రంగనా తప్ప ఇంటికి నందరాజు నల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గిరీష్ గొర్రెలను తీసుకుని వెళుతుండగా గొర్రెలపై ఆటో దూసుకుని వెళ్ళింది. ఈ ప్రమాదంలో గొర్రెల కాపరి నందరాజునపల్లి గ్రామానికి చెందిన గిరీష్ కు మరియు ఆటోలో ఉన్న ఎర్రగడ్డల వ్యాపారి దావూద్ పాల్య కు చెందిన అక్బర్ కు తీవ్ర రక్త గాయాలయ్యాయి. స్థానికులు ఈ ప్రమాదాన్ని గమనించి హుటాహుటిన 108 కు సమాచారం తెలుపగా క్షతగాత్రులను గిరీష్ ను అక్బర్ ను సిరా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సమాచారం







తెలుసుకొన్న ఏఎస్ఐ శ్రీరాములు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణా లను అక్కడి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ దుర్గాంజనేయ స్వామి కొండపై జరిగిన దొంగతనం కేసును త్వరలోనే ఛేదిస్తాం:సీఐ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని చెరువు కట్టపై వెలసిన శ్రీ దుర్గాంజనేయ స్వామి దేవస్థానంలో జరిగిన దొంగతనం కేసును త్వరలోనే చేదిస్తామని శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. దేవాలయంలో శుక్రవారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనంకు పాల్పడినట్లు తెలియజేశారు. ఈ దొంగతనంలో శ్రీ దుర్గమ్మ తల్లి దేవాలయంలో ఒక కేజీ వెండి నగలు,శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మూడు కేజీల వెండి నగలనిని దొంగలు అపహరించినట్లు తెలియజేశారు. స్వాములవారి వెండి నగలతో పాటు అమ్మవారి ఇత్తడి ఉత్సవ విగ్రహమును అపహరించినట్లు తెలియజేశారు. దొంగతనం జరిగిన ప్రదేశాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య,శింగనమల



ఎస్ఐ విజయ్ కుమార్ పరిశీలించి వివరాలను సేకరించడం జరిగింది. దొంగతనం జరిగిన ప్రదేశాన్ని డాగ్ స్క్వాడ్ ,క్లూస్ టీం బృందం పరిశీలించి వివరాలను సేకరించినట్లు తెలియజేశారు.అనంతపురం రూరల్ డి.ఎస్.పి, అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని దొంగతనం కేసును చేదిస్తామని శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ విజయ్ కుమార్ లు తెలియజేశారు.

## ఎస్సీ కుల గణన తప్పుల జాబితాను సవరించండి

### - ఎమ్మార్పీఎస్ నాయకులు

యాడికి, మేజర్ న్యూస్ : మండలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ కుల గణన తప్పుల జాబితాను సవరించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఈఓఆర్డి శశికళకు వినతి పత్రం అందజేశారు. ఆయా సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది ఎస్సీ జాబితాను గ్రామాల పర్యటన చేసి, జాబితాను సిద్ధం చేసినట్లు, కొన్ని గ్రామాలలో ఎస్సీ కుటుంబంలోని వ్యక్తుల పేర్లను మాదిగ క్రిస్టియన్‌గా, మాదిగలను మాలలుగా చూపించడం జరిగినదని, సచివాలయ పరిధిలో ఉన్న సచివాలయ అధికారులు ఇంతవరకు కుల గణన నిర్వహిస్తున్నట్లు సమాచారం మాదిగలకు తెలియజేయకుండా, నోటీస్ బోర్డులో జాబితాను అంటించకుండా వ్యవహరిస్తున్నట్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని, జాబితా నందు తప్పు ఒప్పులను సరి చేసుకునేందుకు ఈ నెల 7వ తేదీతో పూర్తి కానున్నట్లు వారు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు పల్లెలో ప్రతి మాదిగల ఇంటికి వెళ్లి ఎస్సీ కుల గణన



జాబితాను వివరించి, తప్పులను సరి చేసే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పుల్లయ్య మాదిగ, తాడిపత్రి నియోజకవర్గం కో ఇంచార్జ్ జి నరసింహులు మాదిగ, యాడికి మండలం అధ్యక్షులు రంగస్వామి మాదిగ, నగరూరు వెంకటేష్ మాదిగ, ఎల్ ఓబులన్న మాదిగ, ఎన్ పెద్దిరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీపై ఎక్సైజ్ పోలీసులు ఉక్కు పాదం

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : జిల్లాలో నాటు సారా తయారీ పై ఉక్కు పాదం మోపినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ జిల్లా అధికారులు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా పుట్టపర్తి ఎక్సైజ్ సీఐ నాగరాజు మాట్లాడుతూ, ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు నల్లమాడ మండలం రెడ్డి కుంట తండాలో నాటు సారా తయారీ జరుగుతుందని పక్కా సమాచారంతో అక్కడికి వెళ్లి దాడులు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా 150 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఎవరే కానీ నాటు సారా తయారీ చేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



## డా సాయిప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోడి రంగనాథ్ స్వామికి విరాళం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని శిరివరం డా సాయిప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు మాజీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిచ్చల్ చేతుల మీదుగా శ్రీ కోడి రంగనాథ స్వామి ఆలయం నూతన నిర్మాణానికి రూ.50వేలు ఆర్థిక విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లోకేష్, సజ్జ గంటప్ప, అశోక్, మంజునాథ్ కిష్టప్ప, నరేష్, నాగరాజు, హనుమంతప్ప, రామయ్య గౌడ్ నర్సీ గౌడ్, దాసన్న గారి కిష్టప్ప, తిమ్మారెడ్డి, బాలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగిన మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులకు పీఎంటీ, పీఈటి పరీక్షలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన జిల్లాలోని మహిళా అభ్యర్థులకు శనివారం ఉదయం 5 గంటల నుండి స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో పీఎంటీ, పీఈటీ పరీక్షలు నిర్వహించారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఆధునిక ఆర్ఎఫ్ఐడీ కంప్యూటరైజ్డ్ టెక్నాలజీతో పకడ్బందీ ఏర్పాట్లతో పరీక్షలు కొనసాగించారు. సిసికెమేరాల పర్యవేక్షణలో అత్యంత పకడ్బందీగా ఈ పరీక్షల నిర్వహణ ప్రక్రియ అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. మహిళా అభ్యర్థులకు మొదట సర్టిఫికెట్లు పరిశీలించారు. బయోమెట్రిక్ తీసుకున్నారు. అనంతరం... ఫిజికల్ మెజర్ మెంట్స్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు జరిపారు. ఎదైనా సమస్యల పై అప్పీల్ చేసుకునే వారు రిక్విజేసేన్ రాసి ఇచ్చి జనవరి 17 వ తేదిన అప్పీలుకు రావాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్ ), పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఐటి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య భక్తుడిలా తిరుమలను చేరుకున్న ఎమ్మెల్యే

మడకశిర, మేజర్ న్యూస్ : ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ని ఎమ్మెల్యే మరియు టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు శనివారం దర్శించుకున్నారు.సామాన్య భక్తుడిలా తిరుమలకు వెళ్లిన ఆయన శ్రీవారి మెట్ల నుండి కాలినడక న వెళ్లి వెంకటేశ్వర స్వామిపై తనకున్న భక్తి భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మురళి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వెంకటప్ప,. ఓబుల నాయుడు, .నాగరాజు,. ఆది, నరసింహులు,.శ్రీనివాసులు .,గణేష్,. శివ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి మెట్లపై నడిచిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..

రొళ్ల మేజర్ న్యూస్:మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీటీడీ,సభ్యులు ఎమ్మెస్ రాజు దైవం విషయంలో అందరూ సమానమే అనే భావనతో ఒక సాధారణ భక్తునిగా కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం శ్రీవారి మెట్లపై కాలినడకన వెళ్లారు.ఎమ్మెస్ రాజు తో పాటు స్వామి దీక్షలో ఉన్న పలువురు భక్తులు కాలినడకన నడిచి వెళ్లారు.



# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయం...

## – యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు... జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్







**కొత్తచెరువు మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయమని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని దానిని వృధా చేయకుండా జాగ్రత్తతో స్వీకరించాలని,విద్యార్థులు అలాగేప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను అంధకారంలోకి నెట్టుకోవద్దని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ సూచించారు. శనివారం మధ్యాహ్నం పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండల ప్రధాన కేంద్రంలో ఉన్న శ్రీ సత్యసాయి ఇంటర్మీడియట్ కళాశాలలో డొక్కా సీతమ్మ భోజనం పథకాన్ని కలెక్టర్ పున: ప్రారంభించారు. తొలుత కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నేటి నుంచి మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించుకోవడం జరుగుతున్న దని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 21 కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న సుమారు 6, 220 మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేస్తూ విద్యారంగా నికి ప్రాధాన్యత కల్పిస్తున్నదని, అందువల్ల విద్య పట్ల ఆసక్తి కలిగి తద్వారా మంచి ఉద్యోగం వస్తే కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చునని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను ప్రైవేటు యాజమాన్యానికి ధీటుగా ప్రభుత్వం తీర్చి దిద్దుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనం అందించుటకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా పౌష్టిక ఆహారం అందించడంతోపాటు హాజరు సంఖ్యను కూడా జరిగే అవకాశం ఉందనే సదుద్దేశంతో ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా ప్రయోజనం కలిగిందన్నారు. సాధార ణంగా ఇంటర్ కళాశాలలు, మండల కేంద్రాలు, పట్టణాల్లో ఉంటా



యని, అయితే అప్పటివరకు గ్రామా ల్లో చదువుకున్న విద్యార్థులు కొంతమంది ఆర్థిక సమస్యలను, పేదరికం కారణంగా చదువును మధ్యలోనే మానేస్తుంటారని, చిన్న చిన్న పనుల్లో చేరిపోయి కుటుంబానికి అండగా ఉండాలని భావిస్తుంటారని, అలాంటి నిరుపేద కుటుంబాల్లోని విద్యార్థులకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుం దని విద్యార్థులు గుర్తించుకోవాలని కలెక్టర్ తెలిపారు.మధ్యాహ్న భోజన అమలులో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థి దశలో ఉన్న వారందరూ మంచి ,చెడు మార్గాలను గుర్తించి సత్ప్రవర్తన తో మెలగాల న్నారు.ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఇప్పటినుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించుటకు ప్రయత్నించాలన్నారు.

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కారాదని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు హితవు పలికారు. డ్రగ్స్ మిమ్మల్ని కాదు మీ కుటుంబాన్ని కూడా నాశనం చేస్తుందని హెచ్చరించారు.
ముఖ్యంగా విద్యార్థులు ఎక్కువగా సెల్ ఫోన్లు వాడకుండా కేవలం అందులో ఉన్న మంచి విజ్ఞాన ఉపయోగకరమైన విషయాలను మాత్రమే తెలుసుకోవాలని, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని పూర్తిస్థాయిలోపాటిస్తూ సహచర స్నేహితులకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మారక ద్రవ్యాలు ( డ్రగ్స్) అనర్థాల వలన శారీరకంగా మానసికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని కలెక్టర్ తెలిపారు. తమ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు కూడా వారి ప్రవర్తన అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం తోపాటు దాతల సహాయ సహకారాలతో విద్యా సంస్థలు అనేక విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని అందువల్ల విద్యార్థులు విద్యలో రాణించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు నేటి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ వడ్డించి ఆ తర్వాతవిద్యార్థులతో ముచ్చటిస్తూ కళాశాలలో జరుగుతున్న విద్య బోధన మరియు భోజన నాణ్యత విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజనం పథకం కార్యక్రమం వివరాలను మీడియా మిత్రులకు కలెక్టర్ టిఎస్ చేతన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఒ రఘునాథ్ రెడ్డి, డీఈవో కృష్ణయ్య, ఎంఈఓ జయచంద్ర, తాసిల్దార్ నీలకంఠారెడ్డి, ఎంపీడీవో నటరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్లత, కళాశాల స్థలదాత అప్పన్న గారి పార్వతమ్మ, రిటైర్డ్ హెడ్మాస్టర్ వెంకన్న, నాయకులు శ్రీనివాసులు, ఎన్ సి సిబ్బందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికారులను కలిసిన మహిళా సిబ్బంది

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు అందరూ కలిసి ఈరోజు నూతన సంవత్సర శుభాకాంక్షలు సూపరిండెంట్ డాక్టర్ కే ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు గారికి, ఆర్ ఎం ఓ లు డాక్టర్ హేమలత డాక్టర్ పద్మజ మరియు నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్– , నాగమణి మరియు గ్రేడ్– లు రజిని, నాగమణి లకు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ హరి ప్రసాద్ మాట్లాడుతూ తమ యూనియన్ సంబంధించిన సమస్యలను మీ దృష్టి తీసుకొని వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ హరిప్రసాద్ , సభ్యులు సులోచన,పద్మ, పార్వతి,కృష్ణవేణి,సుజాత, రమా మొదలగు వారు పాల్గొన్నారు.



## నీలకంఠాపురానికి ప్రవచనకర్త గరికపాటి గురజాడ రాక..

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర మండల పరిధిలో గల నీలకంఠా పురం గ్రామంలో జనవరి 10వ తేదీన ఉదయం వైకుంఠ ఏకాదశి సం దర్భంగా



గరికపాటి నరసింహారావు కుమారుడు ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి గురజాడ ప్రవచన కార్యక్రమం జరుగును ఈ సందర్భంగా భక్తాదులు తరలివచ్చి గురజాడ ప్రవచనాన్ని విని భగవంతుని కృప కటాక్షం పొందాలని నీలకంఠాపురం ఆలయ కమిటీ గ్రామ ప్రజలు తెలియజేశారు.

## ముతవల్లి షకిల్ షఫీని అరెస్టు చేయాలి..

– షకిల్ షఫీ అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి
– ఆర్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ స్టేట్ సెక్రటరీ, ఏపీసీసీ మైనార్టీ మాజీ స్టేట్ సెక్రటరీ జాన్‌వెస్లీ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ ముతవల్లి ముతవల్లి షకీల్ షఫీని వెంటనే అరెస్టు చేసి, ఆయన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ స్టేట్ సెక్రటరీ, ఏపీసీసీ మైనార్టీ మాజీ స్టేట్ సెక్రటరీ జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. శనివారం అనంతపురం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ స్టేట్ సెక్రటరీ, ఏపీసీసీ మైనార్టీ మాజీ స్టేట్ సెక్రటరీ జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. షకీల్ షఫీ ముతవల్లిగా



కొనసాగుతూ మైనార్టీలను మోసం చేశాడని, ముతవల్లి షకీల్ షఫీ అవినీతి అక్రమాల పైన విచారణ చేయకపోతే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని జాన్ వెస్లీ హెచ్చరించారు. ముస్లిం సమాజానికి షకీల్ షఫీ చేసిన మేలు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2003 జనవరి 10న ముతవల్లి అవినీతి అక్రమాల పైన విచారణ జరిపించాలని ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టినట్లు జాన్ వెస్లీ గుర్తు చేశారు. ఇన్నేళ్లుగా ముతవల్లి షకీల్ షఫీ అక్రమాలపై ఆందోళన చేస్తుంటే ఎందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ముతవల్లి షకీల్ షఫీని వెంటనే తొలగించి, ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియకు అనుగుణంగా ముతవల్లి ఎంపిక జరగాలని జాన్ వెస్లీ కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ (మున్నా), రఫీ మహమ్మద్ పాల్గొన్నారు.

# ఇబ్బందులకు గురి చేస్తున్నారు..

## – బాధితుడు చంద్రశేఖర్ రెడ్డి ఆవేదన




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : చెన్నె కొత్తపల్లి మండలం బసినేపల్లి గ్రామానికి చెందిన మనోహర్ రెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో మనోహర్ రెడ్డి బంధువులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బసినేపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 256 లో మనోహర్ రెడ్డి కుటుంబానికి దాదాపుగా 14 ఎకరాల పొలం ఉంది. ఈ పొలానికి, పక్క పొలానికి సంబంధించిన వ్యక్తుల మధ్య సరిహద్దు వివాదం కొనసాగుతోంది. ఈ సరిహద్దు వివాదం ప్రస్తుతం ధర్మవరం సివిల్ కోర్టులో పెండింగ్లో ఉంది. అయినప్పటికీ పోలీసులు సర్వేయర్ కలిసి బలవంతంగా హద్దులు నిర్ణయించే ప్రయత్నం చేసిన నేపథ్యంలో మనోహర్ రెడ్డి ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సివిల్ కోర్టులో ఉన్న వివాదంలో పోలీసులు ఎలా జోక్యం చేసుకుంటారని ప్రశ్నించారు. గతంలో సర్వే హద్దులు నిర్ణయించారని, కానీ ఆ హద్దులకు పక్క పొలం వ్యక్తి ఒప్పుకోకపోవడంతో ధర్మవరం సివిల్ కోర్టును ఆశ్రయించారని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సివిల్ కోర్టుల వివాదం నడుస్తుండగానే సర్వేయర్ ను పోలీసులును తీసుకొచ్చి ఎలా సరిహద్దులు నిర్ణయిస్తారని చంద్రశేఖర్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. 20 మంది అనుచరులతో రెండు జెసిబిలు తీసుకొచ్చి, బలవంతంగా సరిహద్దులు నిర్ణయించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అధికారుల నిర్వాకం కారణంగానే తన తమ్ముడు ఆత్మహత్య ప్రయత్నం చేసినట్టు ఆరోపించారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ సీఈవో



ముదిగుబ్బ, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం 1 ను శనివారం డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హౌస్ హెూల్డ్ సర్వే, జియో టాకింగ్ కార్యక్రమాన్ని నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, సచివాలయాలకు వచ్చి ఫిర్యాదుదారుల సమస్యల సత్వర పరిష్కారానికి సచివాల సిబ్బంది కృషి చేయాలని, మండలం లో నిర్వహిస్తున్న హౌస్ హెూల్డ్ సర్వే ప్రగతిని పరిశీలించి, ప్రతి గ్రామం 100 శాతం పూర్తి చేయాలని సచివాల సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని సచివాలయాల -1,3,4 పరిధిలో హౌస్ హెూల్డ్ సర్వే పూర్తి చేశారని, రెండవ సచివాలయం వెను కబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో ఆర్ డి దివాకర్, పంచాయతీ సెక్రటరీ మంజుల, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# శోభారాణి అధిక వడ్డీతో మోసం చేసింది..

## – అవమానం భరించలేకనే ఆత్మహత్యాయత్నం..

## – బాధులు చిలకమ్మ, గుండమ్మలు ఆవేదన



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రంకు చెందిన శోభారాణి అధిక వడ్డీ అని ఆశచూపి తమను నిలువునా మోసం చేసిందని అదే గ్రామానికి చెందిన చిలకమ్మ, గుండమ్మలు ఆవేధన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని స్థానిక ప్రెస్క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిలకమ్మ, గుండమ్మలు మాట్లాడుతూ.. బుక్కరాయసముద్రం చెందిన యానిమేటర్ శోభారాణి తమను భారీ స్థాయిలో మోసం చేసిందని, ఆ కారణంగానే తాను ఆత్మహత్యాయత్నం చేసినట్టు ఆమె పేర్కొన్నారు. తన ఆత్మహత్యాయత్నాన్ని కూడా ఆమె అబద్ధంగా చిత్రీకరించారని వాపోయారు. శోభారాణి డబ్బు అంశానికి తన అన్న చేపల రమణకు ఎలాంటి సంబంధం లేదని చిలకమ్మా తెలిపారు. తన అన్న చేపల రమణను అనవసరంగా లాగుతున్నారని స్పష్టం చేశారు. తనపైన, తన కుటుంబంపైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు. శోభారాణి నుంచి తనకు రావాల్సిన డబ్బు ఇప్పించాలని పోలీసులను కోరారు. గతంలో కూడా శోభారాణి యానిమేటర్గా పనిచేస్తూ ప్రజల డబ్బులు దాదాపు రూ.35లక్షల వరకు స్వాహా చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని చిలకమ్మా తెలిపారు. యానిమేటర్ శోభారాణి అక్రమాల పైన విచారణ జరిపించాలని అధికారులను కోరారు.

# దాతల సేవలు మరువలేనివి...

## – అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం బెంగళూరు రోడ్ లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అన్నదాన భవనంలో గత 48రోజులుగా మాలధారణ స్వాములకు భిక్ష మధ్యాహ్న భోజన వసతి కార్యక్రమం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమం శనివారం సమాప్తి దాతల సహకారంతో సేవకులు సేవా స్ఫూర్తి తో భక్తులు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక చింతనతో జరిగిన కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అన్నదాన కమిటీ అధ్యక్షుడు డిఈ రమేష్ కుమార్, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు దాతలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాల వేసిన స్వాములకు భక్తులకు మధ్యాహ్నవేళ వారి దీక్ష సజావుగా జరగడానికి భోజన వసతి భిక్షా సౌకర్యాన్ని దాతల సౌకర్యంతో కల్పించడం జరిగిందన్నారు. 48 రోజుల కార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి అందుకు కావలసిన ఆర్థిక వనరులు ధన వస్తు రూపంలో ఇచ్చినటువంటి దాతృత్వం సేవకులు సేవల్ని మరవలేమని వారు పేర్కొన్నారు. ప్రతిరోజు వెయ్యి మంది దాకా హాజరై ఆధ్యాత్మిక చింతనతో కార్యక్రమంలో పాల్గొన్నారని కుల మతాలకు అతీతంగా రాజకీయ పార్టీల అతీతంగా అందరూ ఈ కార్యక్రమానికి సహకరించడం వారందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షుడు డి ఈ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టప్ప, అమర్నాథ్, భాస్కర్ కౌన్సిలర్ అయుబ్, కమిటీ సభ్యులు శ్రీకాంత్, చిరంజీవి, ఆటో సంజీవ, కొండయ్య, నారాయణప్ప, నరసింహులు, వెంకటేష్, మంజు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి..



మడకశిర మేజర్ న్యూస్:తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్నికల ముందు టిడిపి ఇచ్చిన హామీ మేరకు పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని వాలంటీర్లు కూటమి ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా శనివారం రోజు గ్రామ వాలంటీర్లు గౌడనహల్లి గ్రామ సచివాలయంలో అడ్మిన్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందజేసామన్నారు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లకు పదివేల రూపాయలు వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా తమను కొనసాగించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు తమకు న్యాయం జరిగే వరకూ దశలవారీగా కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పోరాటం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ప్రభావతి, రవికుమార్,ముద్దరంగప్ప, సంధ్య, జగదీష్,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# కూర్చుంటే లేవలేను.. లేస్తే కూర్చోలేను..

## – నడవలేక స్కూలు మానేశాను – వికలాంగ పింఛన్ మంజూరు చేసి ఆదుకోండి మహాప్రభో!



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గ్యారగొండనహల్లి గ్రామానికి చెందిన కురుబ కులం గోవిందప్ప కు చెందిన ఏకైక కుమార్తె బృంద వికలాంగురాలు 90 శాతం వికలాంగత్వం ఉన్న పింఛన్ మంజూరు కాలేదు. తమ ఊరి నుంచి అగలీ కి వస్తూ హై స్కూల్లో 9వ తరగతి వరకు చదువుకున్నది. ప్రస్తుతం కూర్చుంటే లేవలేను లేస్తే కూర్చోలేను నడవటానికి చేతకాక బృంద స్కూలును మానేసింది. మలమూత్ర విసర్జనకు తండ్రి పైనే ఆధారపడి జీవిస్తున్నది. పుట్టుకతోనే రెండు కాళ్లు వంకర టింకరగ ఉంటూ రెండు కాళు చొచ్చుబడి శారీరక వికలాంగత్వంతో మదనపడుతుంది. ఏడేళ్ల నుంచి సదరం క్యాంపుకు దరఖాస్తు చేసుకుని తిరిగిన సర్టిఫికెట్ రాలేదు. సర్టిఫికెట్ ఇంటికి పోస్టులో పంపిస్తామని చెప్పారు. అందులో వైకల్యం ఎంత నమోదు చేసింది తెలియదు. కానీ ధ్రువీకరణ పత్రం ఇంతవరకు రాలేదు. దీంతో ఏడేళ్లుగా ప్రయత్నిస్తున్న వైకల్య పింఛన్ మంజూరు కాలేదని బృంద తల్లిదండ్రులపైనే ఆధారపడి జీవించలేనం టూ బ్రతకడమా చావడమా అంటూ కన్నీటి పర్యంతమవుతున్నది. పుట్టింది పెరిగింది పేదరికం ఒడిలో, ఒక పూట తింటూ మరొకపూట పస్తులు ఉంటున్నామన్నారు. ఎన్నో ఉపవాసాలు గడిపారు. అయినా వికలాంగ పింఛన్ వస్తుందని నమ్మకంతో బతుకు తూ వచ్చాని మేజర్ న్యూస్ విలేకరితో బృందా వా పోయింది. కూలి నాలి చేసుకుంటూ తండ్రి ఇంతవరకు పోషించాడు. ఏ వైద్యుని వద్దకు వెళ్లిన నయం కాలేదు రెండు కాళ్లు 50 శాతం చొచ్చుబడి పోయాయి. బృంద కూర్చోవాల న్నా, నిల బడాలన్న నడవాలన్నా నరక యాతనే. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు స్పందించి బృందకు వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతున్నారు.

# ఏపీ యుఎస్ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

కొత్తచెరువు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏపీ యుఎస్ 2025 సంవత్సర దైనందిని ని ,కాలమానిని శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖాధికారి కిష్టప్ప ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగిం ది.డి.ఇ.ఓ క్రిష్టప్ప మాట్లాడుతూ దైనందిని(డైరీ) ని ,కాలమాని ని(క్యాలెండర్ ) ఆపస్ సంఘం చాలా ప్రత్యేకంగా రూపొందించడం అభినందించదగ్గ విషయమని,భారతీయ గొప్ప మహిళలను గౌరవించుకోవడం చాలా బాగుందని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏడి రామకృష్ణ ఏడి 3 లాజర్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి , ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్ బాబు, ఆపస్ జిల్లా అధ్యక్షులు చంద్రబాబు, ఆపస్ నాయకులు కే గోపీ , బుక్కపట్నం మండలం ప్రధాన కార్యదర్శి ఎం.కె శ్రావణ్, నల్లమడ మండల ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడిన అధికారులను కఠినంగా శిక్షించాలి - సిపిఐ

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి ఈఓఆర్‌డి నాగభూషణంకు, ఏపీవో కృష్ణమూర్తి లకు సమస్యలతో కూడినటువంటి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసినటువంటి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి రాము రాయల్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం గుంతకల్ మండలంలో ఉపాధి హామీ కూలీలు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన 10 కోట్ల రూపాయల పనులను చేశారు. 1-4-2023 సంవత్సరం నుంచి 30-3-2024 సంవత్సరం పనులను గాను ప్రభుత్వం ఉపాధి హామీ సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నారు. ఆ బృందం నిష్పక్షపాతంగా సామాజిక తనిఖీ నిర్వహించాలి ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతి అవకతవకలను బయటపెట్టి అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్




చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీలను ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ధోనిముక్కల శాఖ కార్యదర్శి గురుస్వామి, కసాపురం కార్యదర్శి నాగరాజు, అమ్రేష్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు వంశీకృష్ణ, నందగోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి

యాడికి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాధికారి కాసేప్ప రాయల్ చెరువు గ్రామ సమీపంలోని ఆదర్శ పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి అనంతరం విద్యార్థులకు స్వయంగా అన్నం, పప్పు తదితర వాటిని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మారుతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డివిఆర్ జూనియర్ కళాశాలలో శనివారం డొక్కాసీతమ్మ మధ్యహ్న భోజన పథకాన్ని మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలు మేరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని 392మంది విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నందీశప్ప బాలాజి, జనసేనా నాయకులు చిన్నా ప్రవీణ్, అంజినప్ప, కలీం, సూర్యనారాయణ రెడ్డి,



సోమశేఖర్, హనుమంత రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను స్థానిక టిడిపి మండల కన్వీనర్ ఈ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్, ఎంఈఓ నాగరాజ్ నాయక్ ప్రారంభించారు. అలాగే మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు విద్యార్థినీలందరూ ఈ కళాశాలకు వస్తుంటారని, చాలామంది విద్యార్థులకు ఈ పథకం చాలా బాగుందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు అభిలాష్, ఉపాధ్యక్షులు దావుద్, కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.